


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



### మీ మనసులాగ..!

'అరకు కాఫీ ఎలా ఉంది భువనేశ్వరీ'? -ఆసక్తికర ట్వీట్ చేశారు చంద్రబాబు. 'అద్భుతంగా ఉంది, మీ మనసులాగ. అంతర్జాతీయ బ్రాండ్‌గా మలచడంలో మీరు చేసిన కృషికి గర్విస్తున్నా'నంటూ భువనమ్మ ప్రేమగా సమాధానమిచ్చారు. ఎక్స్ వేదికగా చంద్రబాబు, భువనమ్మల మధ్య సాగిన ఆసక్తికరమైన చర్చ పార్టీ శ్రేణులకు ఒకింత ఆనందాన్ని పంచింది.

- వివరాలు 3 పేజీలో..



46

### కౌంట్‌డౌన్ కామెంట్రీ



తాడేపల్లిగూడెంలో నిర్వహించిన పొత్తు సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ వైసీపీపై విరుచుకుపడ్డారు. జగన్‌ను పాతాళానికి తొక్కకపోతే నా పేరు పవనే కాదంటూ జనసేన అధినేత హెచ్చరిస్తే.. వైసీపీ ఫ్లాప్ సినిమాకు సీక్వెల్ ఎక్కడుంటుందంటూ తెదేపా అధినేత చంద్రబాబు గాలి తీసేశారు.

విధ్వంసపు చీకట్లను
చీల్చి చీల్చి చెండాడగ..
ఫెళఫెళఫెళఫెళమంటూ
జ్వలించింది తెలుగు-జన!!

ఆంధ్రనంత కమ్ముకుంది
బాబు-పవను 'జెండా'!
తాడేపల్లిగూడెంలో..
అదిరిపోయె.. అ'జెండా'!!

జోకులేసి గాలి తీసె
జగనుపైన చంద్రబాబు
పాతాళం పంపెదనని
ప్రతిన బూనె.. పవనుబాబు!!

జతకట్టిన జెండాలే
మోగించెను యుద్ధభేరి!
జంకుతోంది జగనుముఠా
వెన్నులోకి గుండెజారి!!

-మహాదేవ

# జెండాపై పవన చంద్రులు

## యుద్ధానికి సై అన్న అధినేతలు

చారిత్రాత్మక తాడేపల్లిగూడెం సభావేదిక నుంచి తాడేపల్లి ప్యాలెస్‌పైకి మాటల మిసైల్స్ దూసుకెళ్లాయి. ఐదేళ్ల జగన్ పాలనను కూటమి నేతలిద్దరూ తూర్పారబట్టారు. జగన్ దేనికి 'సిద్ధ'మో తెలీదుకానీ, మరిచిపోలేని యుద్ధానికి మేం సిద్ధమంటూ తెలుగుదేశం, జనసేన అధినేతలు నిప్పులు చెరిగారు. 'జగన్ సినిమా అయిపోయింది. అట్టర్‌ఫ్లాప్ సినిమాకు సీక్వెల్ ఉండదం'టూ చంద్రబాబు గంభీరంగా మాట్లాడితే.. 'బలి చక్రవర్తి కూడా వామనుడు మూడడుగులు అడిగితే ఇంతేనా అన్నాడు. నెత్తి మీద కాలు పెట్టి అథఃపాతాళానికి తొక్కాకగానీ దాని లోతెంతన్నది తెలీలేదు. వైసీపీ ఇక అథ:పాతాళానికే' అంటూ పవన్ ఆవేశపూరిత ప్రసంగం చేశారు. అంత ఉద్వేగంగా సాగిన సభలోనూ -ఇద్దరు అగ్రనేతలూ.. ఒకరిముందు ఇంకొకరు ఒదుగుతూ.. సాహసోపేత సమన్వయంతో సభను రక్తికట్టించారు. చంద్రబాబుకు గాఢాలింగనంతో పవన్ తన గౌరవాన్ని ప్రదర్శిస్తే.. చిట్టచివరి ప్రసంగాన్ని పవన్‌కు ఇచ్చి సభా మర్యాదతో పవన్‌కు పెద్దరికాన్ని ఇచ్చారు చంద్రబాబు. జనసేనను రెచ్చగొట్టి మైత్రిని దెబ్బతీయడానికి వైసీపీ పన్నుతోన్న కుట్రలకు 'పర్ఫెక్ట్ సింక్'తో ఫుల్‌స్టాప్ పెట్టగలిగారు అధినేతలిద్దరూ. సభా మర్యాదతో ఆయా పార్టీల శ్రేణులకు సంకేతాలిస్తూనే.. వైరివర్గంపై నిప్పులు చెరిగిన నేతలు.. 'జెండా' తీవ్రత, గాఢత, లోతు, వైశాల్యాన్ని విస్పష్టంగా చెప్పగలిగారు. గూడెం సభ -ఒకవిధంగా వైసీపీ గుండెల్లో గుబులు పుట్టించేదే. కూటమి సత్తాను చాటిచెప్పి -సార్వత్రిక ఎన్నికల్లో విజయదుందుభికి నాంది పలికేదే. పది 'సిద్ధం' సభలను తలదన్నే ఫలితాన్ని సాధించటంలో -అగ్రనేతలు విజయం సాధించారు. ఎన్నికల సభంటే 'జన సమీకరణం' కాదు, 'జనామోద విజయ'మన్న విషయాన్ని విస్పష్టంగా చెప్పగలిగింది - తాడేపల్లి గూడెం తెలుగు జన విజయకేతనం 'జెండా'.

- వివరాలు 5 పేజీలో..



### ఈ 'జెండా' చారిత్రాత్మకం

ఉమ్మడి సభలో చంద్రబాబు

- వివరాలు 2 పేజీలో..

### వైసీపీకి అథ:పాతాళమే!

ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్

- వివరాలు 6 పేజీలో..

### చిరువ్యాపారులకు ఆశీలు ఫీజు రద్దు

నారా లోకేష్ హామీ

- యువనేత చేతులమీదుగా యూరోకార్టుల పంపిణీ
- మంగళగిరిలో చిరువ్యాపారులకు మరోవరం
- తొలుత పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరిలో
- విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు

9



### గిరిజన సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

- గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు
- జగన్ పాలనలో గిరిజన సంక్షేమ పథకాలు రద్దు చేశారు
- గిరిజనుల భవితవ్యం చంద్రబాబు గెలుపుతోనే సాధ్యం
- గిరిజన మహిళల ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్యలు

7

చైతన్యరథం

# ఈ 'జెండా' చారిత్రాత్మకం

## ఉమ్మడి సభలో జగన్‌ను దులిపేసిన చంద్రబాబు

- వైసీపీ విముక్త ఏపీ కోసం టీడీపీ-జనసేన పొత్తు
- ఇది ప్రజలు కుదిర్చిన, జనం కోరుకున్న పొత్తు
- జగన్ ఒక బ్లఫ్ మాస్టర్
- జగన్ సినిమా అయిపోయింది
- అట్టర్ ఫ్లాప్ సినిమాకు సీక్వెల్ ఉండదు
- మనది విన్నింగ్ టీమ్.. వైసీపీది ఛీటింగ్ టీమ్
- త్వరలోనే టీడీపీ-జనసేన ఎన్నికల మేనిఫెస్టో
- సినిమా టికెట్ల పేరుతో చిరంజీవిని, దర్శకుడు రాజమౌళిని అవమానించారు
- వైసీపీ రాజేసిన అగ్గితోనే ఆ పార్టీని తగలబెట్టడానికి సిద్ధం
- ఆ అగ్గికి వాయువు పవన్ తోడయ్యారు
- పొత్తు గెలవాలి, రాష్ట్రం నిలవాలి, ప్రజల బతుకులు వెలగాలి



తాడేపల్లిగూడెం(చైతన్యరథం): వైసీపీ విముక్త ఏపీ కోసమే టీడీపీ-జనసేన పొత్తుపెట్టుకున్నాయని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇది ప్రజలు కుదిర్చిన పొత్తు అన్నారు. జనం కోరుకున్న పొత్తు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలో 'తెలుగు జన' విజయకేతనం.. జెండా పేరుతో బుధవారం లక్షలాది జనంతో నిర్వహించిన ఉమ్మడి సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఇది చరిత్రను తిరగ రాసే రోజు అన్నారు. మనం పోరాడాల్సింది వైసీపీ దొంగలపై. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం రెండు పార్టీలు కలిసిన తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నికల ప్రచార సభ ఇది. ఏపీ దిశ, దశ మార్చబోయే సభ ఇది. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన పాలకులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ సభకు వచ్చిన ప్రజలను చూసి తాడేపల్లి ప్యాలెస్ కంపిస్తోంది. మన విజయానికి ఈ సభకు వచ్చిన భారీ జనస్పందన శుభసూచికం. త్వరలోనే రాష్ట్రానికి నవోదయం. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి కీలకం. అందుకే రెండు పార్టీలు కలిసి బరిలో దిగాయి. మేం చేతులు కలిపింది మా కోసం, అధికారం కోసం, నా కోసం, పవన్ కల్యాణ్‌కు అధికారం కోసమో కాదు. రాష్ట్రం కోసం, 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్ కోసం చేతులు కలిపాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టడానికి చేతులు కలిపాం. దెబ్బతిన్న రైతుల కోసం, బిడ్డల ఉద్యోగాల కోసం కలిసి బరిలో దిగాం. ప్రభుత్వ బాదుడుతో ఛిద్రమవుతున్న పేదవారిని కాపాడేందుకు ఇద్దరం కలిసి అడుగులేస్తున్నాం. ఎవరి వెనుకా ఎవరూ నడవడం లేదు. రెండు పార్టీలు కలిసి ప్రజల కోసం అడుగులు వేస్తున్నాయి. మా పొత్తు వైసీపీ విముక్త ఏపీ కోసం. తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకు మా పొత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### చూస్తూ ఊరుకోలేను

ఒక వ్యక్తి అహంకారం వల్ల జరిగే నష్టాన్ని సీనియర్ నేతగా నేను చూస్తూ ఊరుకోలేను. ప్రశ్నించేతత్వం, ఎదిరించే తత్వం ఉన్న పవన్ కల్యాణ్ కూడా మౌనంగా ఉండలేరు. అందుకే ఇది ప్రజలు కుదిర్చిన పొత్తు. రాష్ట్రంలో వెలుగులు నింపే పొత్తు. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం ప్రజలు కూడా మాతో చేతులు కలపాలని కోరుకుంటున్నా. రాష్ట్రాన్ని 2014 ఎన్నికలకు ముందు హేతుబద్ధత లేకుండా విభజించారు. ఆ సంక్షుభిత సమయంలో పవన్ ఎన్నికల ముందే తాను పోటీ చేయడం లేదని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు టీడీపీ, బీజేపీని సమర్థిస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మేం అధికారాన్ని బాధ్యతగా తీసుకుని ప్రతిక్షణం రాష్ట్రం కోసం ఆలోచించాం. రాజధాని లేని రాష్ట్రం, అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రాన్ని ఏం చేయాలని ఆలోచించాం. హైదరాబాద్ లేని రాష్ట్రంలో కనీసం పింఛన్లయినా ఇస్తారా అని ప్రజలు ఆలోచించే సమయంలో పలు కార్యక్రమాలు చేశాం. ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి. ప్రపంచాన్ని జయించే శక్తి ఆంధ్రా తమ్ముళ్లకు ఉంది. సమర్థులైన ప్రజలు ఉన్నారు. పోలవరం ఉంది. సముద్రతీరం ఉంది. బంగారం పండించే భూములు ఉన్నాయి. అన్నదాతగా, అన్నపూర్ణగా రాష్ట్రానికి పేరు వచ్చిందంటే గోదావరి, కృష్ణా డెల్టాలే కారణం. ఈ వనరులన్నింటినీ సమర్థవంతంగా వినియోగించుకుంటూ రాష్ట్రం బాగుకోసం ముందుకు వెళ్లాం. 2029కి విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. అమరావతిని హైదరాబాద్ కంటే మిన్నగా ఉండాలని రూపకల్పన చేశాం. పోలవరం పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని ఉన్నతమైన సంకల్పంతో ముందుకు వెళ్లాం. కేంద్రం నుంచి 11 విద్యాసంస్థలను తీసుకువచ్చాం. ఢిల్లీకి వెళితే రాష్ట్రం కోసం మాత్రమే వెళ్లాం. అనేకం సాధించాం. ప్రపంచమంతా తిరిగి 16 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చాం. పది లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. ఇలా ఇటుకా ఇటుకా పేర్చి కట్టిన సౌధాన్ని జగన్ వచ్చి ఒక్క గొడ్డలి వేటుతో నాశనం చేశారని చంద్రబాబు దుయ్యబట్టారు.

### మాస్క్ అడిగిన దళిత డాక్టర్‌ను చంపేశారు

ఇవాళ రాష్ట్రంలో సైకో పాలన ఉంది. ఏ రాష్ట్రంలోనైనా, ఏ ముఖ్యమంత్రినైనా సైకో అంటున్నారా? ప్రజావేదిక కూల్చివేత ద్వారా విధ్వంసంతో పరిపాలన ప్రారంభించారు. ఇదే జగన్ నిజమైన నైజం. మీడియాను కంట్రోల్ చేయడానికి, ప్రతిపక్షాలను కంట్రోల్ చేయడానికి జీవో నెం.1 తీసుకువచ్చారు. మీటింగ్‌లు అడ్డుకున్నారు. ఎన్నికల ముందు ముద్దులు పెట్టిన జగన్ తర్వాత మీడియాపైనా, అందరిపైనా పిడిగుద్దులు గుద్దారు. అన్న క్యాంటీన్లు మూసివేశారు. అన్న క్యాంటీన్ల ద్వారా అన్నం పెట్టకూడదన్న దుర్మార్గుడు జగన్. పెత్తందారీ వ్యవస్థకు ఇది నిదర్శనం. రాజధానిని అడ్డుకున్నారని, శాసన మండలి లో బిల్లు పాస్ చేశారని, ఆ మండలినే రద్దు చేయాలని కోరిన వ్యక్తి జగన్ రెడ్డి. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి చంపేశారు. ఇది అతని అరాచకానికి పరాకాష్ట. రాజధానిలో విట్, ఎస్ఆర్ఎం, అమృత్ వంటి యూనివర్సిటీల్లో 15వేల మంది బయటి ప్రాంతాల విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు. వీటిని టీడీపీ తీసుకువచ్చిందనే దురుద్దేశంతో ఆ యూనివర్శిటీలకు రోడ్లు కూడా వేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. నీళ్లు కూడా ఇవ్వటం లేదు. టీడీపీ హయాంలో వేసిన రోడ్లలో మట్టిని కూడా తవ్వుకుని వెళ్లిపోయారు. అంతర్జాతీయ క్రికెటర్ హనుమ విహారి వైసీపీ వేధింపులు తట్టుకోలేక రాష్ట్ర జట్టుకు ఇక ఆడేది లేదంటూ వెళ్లిపోయేలా అవమానాలకు గురి చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

### సొంత చెల్లి, తల్లిని కూడా వదిలిపెట్టలేదు

తన సొంత చెల్లెలు, ఆస్తి తగాదాలతో, ప్యాలెస్ తగాదాలతో విభేదించి వేరే పార్టీలో చేరితే ఆమె పుట్టుకపైనా, తల్లిపైనా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టారంటే ఎలాంటి వ్యక్తో ఆలోచించుకోవాలి. సీఎం జగన్ మానసిక స్థితికి ఇవన్నీ నిదర్శనం. పవన్ కల్యాణ్ ఇప్పటంలో మీటింగ్ పెడితే, ఆ సభకు స్థలం ఇచ్చారని పొక్లెయిన్‌లు తీసుకువెళ్లి అక్కడి ఇళ్లను కూలగొట్టారు. నేను సీఎంగా ఉన్నప్పుడు తిరుపతిలో ఒక సంఘటన జరిగింది. ఒక వ్యక్తి ఆడవారిని చంపేవాడు. ఒంటరిగా ఉన్నవారిని క్రూరంగా చంపేసేవాడు. అతడిని పట్టుకోవాలని చెప్పాను. చివరకు పట్టుకుంటే గతంలో నేరాలు చేసి జైలుకు పోయిన వ్యక్తి మహిళలపై ద్వేషం పెట్టుకుని ఇవన్నీ చేశాడని తేలింది. అతడిని జైల్లో పెట్టాం. చివరకు ఎన్‌కౌంటర్‌లో చని పోయాడు. ఈ ముఖ్యమంత్రి ప్రవర్తన కూడా అలానే ఉంది. కక్ష పెట్టుకున్నట్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం కోసం, డబ్బుల కోసం, రాజకీయం కోసం ఇవన్నీ చేస్తున్నాడు. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి సైకో నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలి. సిద్ధమా అని హాజరైన జనాన్ని చంద్రబాబు అడిగారు.

### తెలుగుజాతిని నెం.1 చేయడమే మా సంకల్పం

ఈ రాష్ట్రాన్ని కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా విభజించి సర్వనాశనం చేయాలని చూస్తున్నాడు. కులాలు కూడు పెట్టవు. మంచి ప్రభుత్వాలే జీవితాలను మారుస్తాయి. నా ఆలోచన, పవన్ కల్యాణ్ ఆలోచన ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలనే. తెలుగుజాతిని నెం.1గా చేయాలనేది మా సంకల్పం. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అవసరమైతే ఎలాంటి త్యాగాలు చేయడానికైనా నేను, పవన్ సిద్ధంగా ఉన్నాం. ప్రజలు సిద్ధమా అని చంద్రబాబు అడిగారు.

### చిరంజీవిని, రాజమౌళిని అవమానించారు

పవన్ విమానంలో వస్తే వీళ్ల అబ్బసొత్తు మాదిరిగా విమానాశ్రయానికి రావటానికి వీలులేదంటారు. విశాఖలో తిరగకూడదని హోటల్లోనే కట్టడి చేశారు. సినిమా టికెట్ల పేరుతో మహా నటుడు చిరంజీవిని, మహా దర్శకుడు రాజమౌళిని అవమానించే స్థాయికి వెళ్లారు. ఆ రోజు నేను బాధపడ్డా. జీవితంలో ఇలాంటివి జరగకూడదని అనుకున్నా. వై నాట్ 175 అంటున్నాడు జగన్.. ఏం పొడిచాడని? వై నాట్ జాబ్ కేలండర్, డీఎస్సీ, ఉచిత ఇసుక. వైనాట్ పులివెందుల? తాడేపల్లిగూడెం శబ్దం పులివెందులకు వినపడాలి. హూ కిల్డ్ బాబాయ్? సమాధానం చెప్పాలని చంద్రబాబు సవాల్ విసిరారు.

### నీళ్ల పేరుతో నాటకం

జగన్ ఒక బ్లఫ్‌మాస్టర్. 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు. తెచ్చాడా? మద్యపాన నిషేధం చేశావా, సీపీఎస్ రద్దు చేశావా? కుప్పంలో 35 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా. కుప్పానికి నీళ్లని నాటకాలు వేశాడు. ట్యాంకర్‌లో నీళ్లు తీసుకెళ్లి కాలువలో పోశాడు, గేట్లు తీసుకెళ్లి సినిమా సెట్టింగ్ వేశాడు. జగన్ నీళ్లు వదిలి వస్తే తెల్లారితే కాలువల్లో లేవు. జగన్ ఎత్తిన గేట్లు తెల్లారితే లేవు. సెట్టింగులు ఊడతీసుకుని వెళ్లిపోయారు. లక్ష ఓట్ల లక్ష్యంగా కుప్పంలో సహకరించాలని నేను పిలుపునిచ్చా. నా నియోజక వర్గంలో నాకు లక్ష మెజార్టీ వస్తుంది. జగన్ నాటకాలు జనం పట్టించుకోరని చంద్రబాబు అన్నారు.

### నమ్మిన జనమే ఛీ కొడుతున్నారు

ప్రశాంత రాష్ట్రంలో హింస, దాడులు, కేసులతో వైసీపీ అగ్గి రాజేసింది. అదే అగ్గితో టీడీపీ-జనసేన తమ్ముళ్లు వైసీపీని తగలబెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. అగ్నికి పవన్ అనే వాయువు కూడా తోడైంది. అగ్నికి వాయువు తోడైతే వైఎస్సార్ కాంగ్రెస్ బుగ్గి అవుతుంది. జగన్ ది ఫ్లాప్ సినిమా. జగన్ సినిమా అట్టర్ ఫ్లాప్. దీనికి సీక్వెల్ ఉండదు. వైసీపీ రౌడీలకు 40 రోజుల్లో రియల్ సినిమా చూపిస్తాం. జనసేన, టీడీపీ పొత్తు సూపర్ హిట్. నీ కుట్రలు, కుతంత్రాలు, విధ్వంసానికి ఇక ఫుల్ స్టాప్. అందుకే టీడీపీ-జనసేన విన్నింగ్ టీమ్.. వైసీపీ ఛీటింగ్ టీమ్. మా ఇద్దరి కలయిక రాష్ట్ర భవిష్యత్ కోసం అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### ప్రజల్లో ఉండేవారినే అభ్యర్థులుగా పెట్టాం

మేం 99 సీట్లు ప్రకటించాం. మిగిలిన సీట్లు కూడా ప్రకటిస్తాం. మీ ఆశీర్వాదం కోసం మొదటి సభ తాడేపల్లిగూడెంలో పెట్టాం. ఈ సభ తర్వాత మన గెలుపును ఎవ్వడూ ఆపలేడని తేలిపోయింది. బాధ్యతగా అభ్యర్థుల ఎంపిక చేస్తున్నాం. కోటి 30 లక్షల మంది అభిప్రాయాలు సేకరించాం. ప్రజల్లో ఉండే వారినే అభ్యర్థులుగా పెడుతున్నాం. వీరిని చూసిన తర్వాత జగన్ లో భయం మొదలై తన అభ్యర్థులను మారుస్తానంటున్నాడు. మన అభ్యర్థులు విద్యావంతులు, పేరున్నవారు. జగన్ అభ్యర్థులు స్మగ్లర్లు, రౌడీలు. వారు గెలిస్తే రక్షణ ఉండదు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలనే సంకల్పం మాకు ఉంది. కావాల్సింది మీ మద్దతు. జగన్ వద్ద రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలో స్కెచ్ ఉంది. ఎలా అభివృద్ధి చేయాలో మా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. బాదుడు లేకుండా సంక్షేమం అమలు చేస్తాం. పెట్టుబడులు తీసుకువచ్చి సంపద సృష్టిస్తాం. నీళ్లు ఇచ్చి రైతుల్ని బతికిస్తాం, యువతకు ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### త్వరలోనే టీడీపీ-జనసేన ఎన్నికల మేనిఫెస్టో

మేం సంపద ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదవాళ్లకే ఇస్తాం. అందుకే సూపర్-6 తీసుకువచ్చాం. రేపో, ఎల్లుండో మళ్లీ అన్నివర్గాలకు న్యాయం చేసే విధంగా బీసీ డిక్లరేషన్, ఎస్సీ డిక్లరేషన్ ఇస్తాం. ఎస్టీలు, మైనార్టీలు, మహిళలు, రైతుల కోసం ఆలోచిస్తాం. ఉద్యోగులకు కూడా న్యాయం చేస్తాం. త్వరలోనే టీడీపీ-జనసేన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తాడు. అప్రమత్తంగా ఉండాలి. అందరికీ సీట్లు ఇవ్వలేకపోవచ్చు. పనిచేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి న్యాయం చేసే బాధ్యత రెండు పార్టీలు తీసుకుంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

### టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్

నేతలు ఈగోకు పోవద్దు. ఎవరూ ఎక్కువా, తక్కువా కారు. ఎవరి వెనుకా ఎవరూ నడవడం లేదు. రెండు పార్టీలు కలిసి ప్రజల కోసం అడుగులు వేస్తున్నాయి. పార్టీల నిర్ణయాలను అర్థం చేసుకున్న తెలుగుదేశం, జనసేన నాయకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. రాష్ట్రానికి న్యాయం చేయాలనే సంకల్పంతో మేం ఇద్దరం మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టాం. ప్రజల జీవితాలను ఛిద్రం చేసిన ఫ్యాన్.. టీడీపీ-జనసేన కొట్టే దెబ్బకు ముక్కలు ముక్కలు అయిపోవాలి. కలిసి పనిచేయండి.. కసితో పనిచేయండి, కష్టపడి పనిచేయండి. అలాంటి కార్యకర్తలకు న్యాయం చేస్తాం. పొత్తు గెలవాలి, రాష్ట్రం నిలవాలి, ప్రజల బతుకులు వెలగాలి. టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్. ఆంధ్రప్రదేశ్ ఇక అన్‌స్టాపబుల్. తెలుగుదేశం-జనసేన ఐక్యత వర్థిల్లాలి. ఎన్నికలయ్యే వరకు ఎవరూ విశ్రమించవద్దని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# ఇట్లు.. మీ విశ్వసనీయుడు!?

ఏ నాయకునికైనా ప్రజలలో విశ్వసనీయత ముఖ్యం. ఒకసారి హామీ ఇచ్చిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేర్చాలి. -గద్దెపై దివంగత వైఎస్సార్ ఉన్నపుడు పదేపదే వల్లెవేసిన మాట ఇది. తండ్రి 'క్రెడిబిలిటీ'తో పీఠమెక్కిన జగన్ -ఐదేళ్లలో తండ్రి విధానాన్ని అనుసరించింది లేదు. పైగా 'రివర్స్ టెండరింగ్' పాలతో విశ్వసనీయతకు తూట్లు పొడిచారు. ఇప్పుడు -ఎన్నికలవేళ ఓట్లగాలానికి 'వైఎస్సార్'ను, 'విశ్వసనీయత'ను తెరపైకి తేవడం -జగనైజానికి పరాకాష్ట! జనంలో విశ్వసనీయత కోల్పోవడమే -జగన్ కొత్త విన్యాసానికి కారణం. దేశంలో అత్యంత సంపన్నవంతమైన సీఎం -జగన్. ఆయన ఆర్థిక ఎదుగుదల పునాదులను తవ్వితే -బయటపడేవి చారిత్రక మోసాలే. జగన్‌పై సీబీఐ చార్జిషీట్లు 11. ఏడు ఈడీ కేసుల్లో అతను నిందితుడు. మనీ లాండరింగ్, నేరపూరిత కుట్ర, మోసాలు, లంచాలవంటి హేయమైన అభియోగాలను భుజకీర్తులు చేసుకుని -విశ్వసనీయతపై సుద్దులు చెప్పడం, దెయ్యాలు వేదాలు వల్లించడమే. పొరుగునవున్న కర్నాటకలో నిరర్ధక విద్యుత్ ప్లాంట్ నడుపుకున్న జగన్ -అతి తక్కువ కాలంలో వేల కోట్ల ఆస్తులు, పదుల కంపెనీలు, రాజప్రసాదాలు, విస్తృత వ్యాపార సామ్రాజ్య స్థాపన ఎలా చేపట్టగలిగారన్న ప్రశ్నలోనే -విశ్వసనీయత సమాధానం దాగివుంది. క్విడ్- ప్రోకోతో ఆర్థిక ఉగ్రవాదానికి తెరలేపిన ఆర్థిక నేరస్తుడి నోటివెంట 'విశ్వసనీయత' సుద్దులు వినాల్సి రావడం రాష్ట్రం చేసుకున్న దురదృష్టం.

పాడిందే పాడరా -అన్నట్టు విశ్వసనీయత విన్యాసాలు చేస్తున్న జగన్.. జనం ప్రశ్నలకు ఏమని సమాధానమిస్తారు? ప్రజాస్వామ్యాన్ని, పాలన వ్యవస్థను ఛిద్రంచేసి.. దాదాపు లక్షకోట్ల ప్రజాధనం దోపిడీకి పాల్పడటం విశ్వసనీయతా? దాదాపు 17 చార్జిషీట్లలో ఏ1 ముద్దాయి 16 నెలలు జైలుకి వెళ్లడం విశ్వసనీయతా? 420 కేసులు మోస్తూ, వేలకోట్లు ఆస్తులు జప్తు చేయబడటం విశ్వసనీయతా? అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలు నిబంధనలతో సొంత సంస్థల్లోకి నిధులు మళ్లించారని, రూ.43 వేలకోట్ల ప్రజాధనం అవినీతి జరిగిందని సీబీఐ ప్రాథమికంగా నిర్ధారించడం -విశ్వసనీయతా? ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని న్యాయమూర్తుల ప్రశ్నలు, నా సర్వీసులో ఇన్ని కోణాలున్న కేసును చూడలేదని సీబీఐ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యానం.. ఇవేనా విశ్వసనీయత? సొంత బాబాయి హత్యకేసులో శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించాలని చూడటం, ఒక్కపూటలో స్వరంమార్చి హత్యగా ప్రచారం చెయ్యడం, మొదట సీబీఐతో విచారణకు డిమాండ్ చేసి, అధికారంలోకి వచ్చాక ఉపసంహరించుకోవడం.. రాజకీయ లబ్ధి కోసం గొడ్డలి వేటు నేరగాళ్లను కాపాడటం.. ఇదేనా జగన్ దృష్టిలో విశ్వసనీయతకు నిర్వచనం?

అసెంబ్లీ సాక్షిగా రాజధాని అమరావతిని సమర్థించి.. అధికారంలోకి వచ్చాక మాటమార్చి మూడు రాజధానుల డ్రామాకు పూనుకొని 29 వేల మంది రైతులను మోసం చేయడమేగా జగన్ చెప్పుకుంటున్న విశ్వసనీయత? 25మంది ఎంపీలను గెలిపించండి, ప్రత్యేక హెూదాపై కేంద్రం మెడలు వంచుతానన్న మాటలో ఏదీ విశ్వసనీయత? పరిశ్రమలు తెస్తానని, లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తానని యువతను నమ్మించి ఓట్లు పోగేసుకుని అధికారంలోకి వచ్చాక మడమ తిప్పడమేగా విలువల విశ్వసనీయత? అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్య నిషేధం విధించి అక్కచెల్లెళ్ల కన్నీళ్లు తుడుస్తానన్న జగన్ -నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తూ, ఆదాయాన్ని 30 వేల కోట్లకు పెంచుకోవడమే నిజమైన విశ్వసనీయత. పైగా బేవరేజెస్ బాండ్లు తనఖా పెట్టి వేల కోట్ల రుణ సమీకరణ కూడా జగన్ విశ్వసనీయతకు నిలువుటద్దం. వారంలో సీపీఎస్ రద్దు ప్రకటించి, అధికారంలోకి వచ్చాక అవగాహన లేక హామీ ఇచ్చానని మాట మార్చి ఉద్యోగులను దగా చేయ్యడం జగన్‌కే తెలిసిన విశ్వసనీయత. ఏటా జాబ్ క్యాలెండంతో ఖాళీగావున్న 2.3 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని మాటిచ్చి, నిరుద్యోగులను మోసం చెయ్యడం కూడా జగన్‌కే సాధ్యమైన విశ్వసనీయత? ఐదేళ్లలో సర్కారు తెచ్చిన 200 జీవోలను హైకోర్టు రద్దు చెయ్యడం, విద్యుత్తు చార్జీలు పెంచనని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 9సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలపై రూ.54 వేల కోట్ల భారం మోపడం.. ఇవన్నీ జగన్ దృష్టిలో విశ్వసనీయత? మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి.. 99 శాతం హామీలు నెరవేర్చామని నిర్లజ్జగా ప్రకటించడమే జగన్ విశ్వసనీయత. ప్రజల్ని ఏదోక విధంగా మోసం చెయ్యడాన్నే జగన్ విశ్వసనీయతగా భావిస్తున్నారు. తాను చెప్పేవన్నీ అబద్ధాలని తెలిసీ -విశ్వసనీయత భుజకీర్తిని తగిలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన పాలనే కాదు, మేనిఫెస్టో హామీలు కూడా రివర్స్ టెండరింగే. జగన్ -పైకి ఏం చెప్తే.. మనసులో అది కాదు. అదీ -జగన్ విశ్వసనీయత!

## మాటకు మాట



**వాలంటీర్ లనగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుర్తుకొస్తారు. -విడదల రజని**



ఇంకా నయం. ముఖ్యమంత్రే అచ్చం వాలంటీర్‌లా ఉన్నాడనలేదు. అఫ్‌కోర్స్, అంతకంటే ఎక్కువగా చూడలేమని మీ పార్టీనుంచి బయటకు పారిపోయినోళ్లే అన్నారనుకో, అది వేరే విషయం. 'వాలంటీర్లు మీ కుటుంబంలో గొప్ప భాగస్వాముల'ని తమరు ఇప్పుడు చెప్పడం విడ్డూరమే. ఎన్నికల్లో ఓటమికి మేం 'సిద్ధం' అంటూ భీమిలిలో పెట్టిన సభలోనే బ్రదర్ జగన్ -వాళ్ల ముసుగు తీసేశాడుగా. లోకమంతా -అవాక్కయ్యి, ఆశ్చర్యపోయి, చర్చించేసుకుని, వదిలేసిన సబ్జెక్టును ఇప్పుడు కొత్తగా చెప్తుంటే వెగటొస్తుంది. ఏదైనా కొత్త విషయం చెప్పుతల్లీ.

పోనీ నేను చెప్పనా. 'దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వాలంటీర్ వ్యవస్థపై డిబేట్ జరుగుతోంది' అన్నావు చూడూ. అక్షరాలా నిజం. దేశమేంటి, ప్రపంచమే చెప్పుకుంటుంది, జగన్ స్కెచ్ గురించి. ప్రభుత్వ ఖజానానుంచి జీతాలిస్తూ పార్టీ పనులకు వాడుకునే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని మనకెందుకు ఐడియా రాలేదబ్బా అని బుర్రలు బాదుకుంటున్నారు. మరి, మీ బాసులాంటి కన్నింగ్ ఐడియాలు అందరికీ రావుకదా.!!




# మీ మనసులాగే.. అరకు కాఫీ!

## చంద్రబాబు ట్వీట్‌కు భువనమ్మ రీట్వీట్... ఇద్దరిమధ్య ఆసక్తికర సంభాషణ

'అరకు కాఫీ ఎలా ఉంది భువనేశ్వరీ'? -ఆసక్తికర ట్వీట్ చేశారు చంద్రబాబు.

'అద్భుతంగా ఉంది, మీ మనసులాగ. ఎంతగానో ఇష్టపడుతున్నాను'. రీట్వీట్ చేశారు భువనమ్మ. ఎన్నికల ప్రచారంలో బిజీగావున్న ఇద్దరూ -సోషల్ మీడియా వేదికపై ఇలా సంభాషించుకోవడం పార్టీ శ్రేణుల్లో ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. భువనమ్మ బుధవారం అరకు పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా అరకు కాఫీ రుచిని ఆస్వాదించారు. ఆ ఫొటోను చంద్రబాబు -ఎక్స్‌వాల్‌పై షేర్ చేస్తూ కాఫీ రుచి ఎలావుందంటూ ప్రశ్న సంధించారు. 'గిరిజన సోదరులు పండించే అరకు కాఫీ రుచి ఎలావుందో చెప్పమంటూ' అభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం చేశారు. బాబు ప్రశ్నకు భువనమ్మ అంతే మురిపెంగా సమాధానమివ్వడం -సంభాషణ మరింత ఆసక్తికరంగా మారింది. 'అరకు కాఫీ అద్భుతంగా ఉందండీ, మీ మనసులాగ. ఎంతగానో ఇష్టపడుతున్నాను' అంటూ భువనమ్మ చిలిపి సమాధానమివ్వడంతో -పార్టీ శ్రేణులు ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూ సంభాషణను వైరల్ చేస్తున్నారు.



'మనింట్లోనూ అరకు కాఫీ ప్యాకెట్లు ఉన్నాయి. కానీ -ఇక్కడి ప్రకృతి రమణీయత, ప్రజల ఆదరాభిమానాల మధ్య అరకు కాఫీ రుచిని మరింత ఆస్వాదిస్తున్నా. అరకు గిరిజన సోదర సోదరీమణులు ఈ కాఫీని ప్రేమతో సాగు చేయడమే రుచి వెనుక రహస్యమనుకుంటా'.. అని భువనమ్మ ప్రేమగా సమాధానమిచ్చారు. అరకు కాఫీని అంతర్జాతీయ బ్రాండ్‌గా మలచడంలో చంద్రబాబు చేసిన కృషిపట్ల గర్విస్తున్నానంటూ రీట్వీట్ చేయడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ట్వీట్లను వైరల్ చేస్తున్నాయి.

అరకులో పండించే కాఫీకి ప్రత్యేకమైన రుచివుంది. అందుకే తక్కువ కాలంలోనే కాఫీ ప్రేమికుల ఆదరణ చూరగొంది. దేశ విదేశాలకూ కాఫీ ఎగుమతి అవుతుంది. ఇప్పుడు నారా భువనేశ్వరి అరకు కాఫీని రుచి చూడటం, సంభాషించటం.. ఆ కాఫీకి -బ్రాండ్ ఇమేజ్ వచ్చినట్టయ్యింది.

# దిగజారుడు జగనైజం..!

కులాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చిగొట్టి పబ్బం గడుపుకోవడం జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. వంగవీటి రంగాను హత్య చేయించింది చంద్రబాబేనని, అందుకు ఆయన్ను వర్గ శత్రువుగా భావిస్తున్నారని కుప్పం బహిరంగ సభలో మాట్లాడటం ఆయన స్థాయికి తగనిది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రభుత్వ కార్యక్రమంలో ఇలాంటివి మాట్లాడకూడదనే ఇంగితజ్ఞానం లేకపోవడమే. కులాల కుంపట్లు పెట్టి ఓట్లు రాబట్టుకోవడానికి ఇలా దిగజారి మాట్లాడాలా? అని ప్రజలు అవాక్కవుతున్నారు.

1988లో తన రాజకీయ అవసరాల కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుట్రపూరితంగా రంగా హత్యను రాజకీయ అస్త్రంగా వాడారు. ఇద్దరు వ్యక్తులు, రెండు ముఠాల మధ్య జరిగిన ఘర్షణలు రెండు కులాలకు ఆపాదించి విధ్వంసం సృష్టించారు. అనాడు తండ్రి సృష్టించిన కులాల కుంపట్లు ఆరిపోకుండా జగన్ రెడ్డి రాజేస్తున్నారు. కాపులపై నిజంగా జగన్‌కు ప్రేమ ఉంటే కాపు కార్పొరేషన్‌కు నిధులెందుకు కేటాయించలేదు? చంద్రబాబు కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించారు. కానీ జగన్మోహన్ రెడ్డి వాటిని కొనసాగించకుండా నాటకాలు ఆడారు. నిజాలను చెరిపివేసి అబద్ధాలను వండివారిస్తూ ఎదురుదాడి చేయడం జగన్ రెడ్డికే చెల్లుతుంది. రంగా హత్యకేసు గుర్తుకువచ్చినప్పుడు సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసు ఎందుకు గుర్తుకురాలేదు? వివేకా రక్త చరిత్రకు ఐదేళ్లు నిండాయి. ఇప్పుడు వివేకానందరెడ్డి కుమార్తె సునీత తమ తండ్రి హంతకులను కోర్టు బోనులో నిలబెట్టేందుకు పోరాడతా ఉంటే వారిని జగన్ రెడ్డి కాపాడుతున్నారు. వివేకానందరెడ్డి హత్య కుట్రలో ఎవరెవరు భాగస్వాములో రాష్ట్ర ప్రజానీకానికి అర్థమైంది. తెలుగుదేశం-జనసేన పొత్తు నేపథ్యంలో జగన్‌ను ఓటమి భయం వెంటాడుతోంది. జగన్ రెడ్డి అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు తోడు కాపు సామాజికవర్గం జగన్ రెడ్డి పట్ల చూపుతున్న వ్యతిరేకతతో ఆయనలో అభద్రతాభావం మొదలైంది. దీంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. క్యాస్ట్ వార్ కాదు.. క్లాస్ వార్ అని, పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధమని, విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ అని, 99 శాతం హామీలు అమలుచేశానంటూ ప్రతి సభలోనూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు.

విశాఖ బీచ్ లో రూ.1.60 కోట్లతో నిర్మించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి ప్రారంభం రోజే తెగిపోయింది. ఆ సంఘటన జరిగిన 24 గంటలు గడవక ముందే కుప్పం బ్రాంచ్ కెనాల్ నీటి విడుదల ఎంతో నవ్వులపాలైంది. సర్కస్ కంపెనీని తలపిస్తూ డ్రామా సెట్టింగ్స్ తరహాలో గేట్లు పెట్టడం దగ్గర నుంచి కృత్రిమంగా నీటిని విడుదల చేసే వరకు అన్ని మయసభ సీన్లను గుర్తుకు తెస్తున్నాయి. పూర్తికాని కాలువ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రావడం, పూజారులు పూజలు చేయడం.. ఇవన్నీ కూడా రక్తి కట్టకపోగా అభాసుపాలయ్యాయి. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు, పులిచింతల గేట్లు, పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి చాలాకాలమైంది. అవి కనీసం మరమ్మతులకు కూడా నోచుకోలేదు. ఇప్పుడు కోట్లు ఖర్చుపెట్టి హెలికాప్టర్లలో ప్రయాణించి.. సభలకు ప్రజలను తరలించారు. దీనికంటే తాడేపల్లి ప్యాలస్‌లోనే నీటిపారుదల ప్రాజెక్టు సెట్టింగ్ వేసి బటన్ నొక్కి ప్రారంభోత్సవం చేసి ఉంటే ఖర్చులన్నా తగ్గేవి. ఆ ఖర్చులతో గేట్లన్నా వచ్చేవి.

జగన్‌రెడ్డి చేస్తున్న మోసాలు, వేస్తున్న వేషాలను ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్ర పరువు, ప్రతిష్టలు మంటగలిసేలా మాటలు, చేష్టలు, ప్రారంభోత్సవాలు చూస్తుంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. ఒక ముఖ్యమంత్రి ఇంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేవు. అనైతికంగా, అసందర్భంగా మాట్లాడటం జగన్ రెడ్డికే దక్కింది. వివిధ కులాలు, ప్రాంతాల మధ్య విభేదాలు, విద్వేషాలు, ఘర్షణలు చెలరేగినప్పుడు బాధ్యత కలిగిన పౌరులుగా వాటిని నివారిస్తారు. కానీ జగన్ రెడ్డి అందుకు భిన్నంగా రాష్ట్రాన్ని తగులబెట్టి చలి కాచుకుంటున్నారు. రాష్ట్రంలో అల్లర్లు చెలరేగితే అభివృద్ధికి విఘాతం కలుగుతుంది. ఎన్నికల్లో లబ్ధి కోసం ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదు.

-మన్నవ సుబ్బారావు

# కార్యకర్తలే మాకు ప్రాణం

## కాపాడుకుంటాం: భువనేశ్వరి

- అరకు లోక్‌సభ నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేత









పాడేరు, అరకు: కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ప్రాణమని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బుధవారం అరకు లోక్‌సభ నియోజకవర్గంలో నలుగురు కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి, ఆర్థికసాయం అందచేశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పి, భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆయా కుటుంబాలను పరామర్శించటంతో పాటు, ఒక్కో కుటుంబానికి రూ. 3లక్షల చొప్పున అర్థిక సాయం కూడా అందిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో అరకు రూరల్ మండలం, మసురుగుడ గ్రామంలో సొన్నాయి బసు కుటుంబాన్ని పరామర్శించారు. బసు గత ఏడాది అక్టోబర్ 4వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు.బసు చిత్రపటానికి నివాళులుఅర్పించి, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చారు.

తరువాత పాడేరు నియోజకవర్గం,మండల కేంద్రమైన జీ మాడుగులలో కొరబు లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మణరావు గత ఏడాది అక్టోబర్ 5వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు. లక్ష్మణరావు చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు.

అనంతరం జీ మాడుగుల గ్రామంలోనే అనసూరి రాజారావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. రాజారావు గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు. రాజారావు చిత్రపటానికి నివాళులు అర్పించిన భువనేశ్వరి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. చివరగా పాడేరు మండలం, కిందంగి గ్రామంలో ఓంధ్రు నాగేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. నాగేశ్వరరావు గత ఏడాది అక్టోబర్ 9వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు. నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి భువనేశ్వరి ధైర్యం చెప్పారు.

# అరకు కాఫీ రుచి చూసిన నారా భువనేశ్వరి



అరకు: అంతర్జాతీయ ప్రాచుర్యం పొందిన అరకు కాఫీని నారా భువనేశ్వరి రుచి చూశారు. అరకు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా బుధవారం అరకు కాఫీని భువనేశ్వరి రుచి చూశారు. అరకు సెంటర్లోని అరకు గోల్డ్ కాఫీ సెంటర్ వద్ద కొద్దిసేపు ఆగి కాఫీ తాగారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దొన్నుదొర అరకు కాఫీ గొప్పతనాన్ని భువనేశ్వరికి వివరించారు. చంద్రబాబు పాలనలో కాఫీ తోటలను ప్రత్యేకంగా ప్రోత్సహించారని తెలిపారు.

వైసీపీ అధికారంలోకి వచ్చాక కాఫీ తోటల పెంపకాన్ని గాలికొదిలేశారన్నారు. పర్యటక ప్రదేశంగా కూడా అరకును జగన్ సర్కార్ పట్టించుకోవడంలేదన్నారు. అరకు కాఫీ రుచి చూడటంతో పాటు, అరకు ప్రకృతి అందాలను, ఆహ్లాదకరమైన ప్రదేశాలను కూడా భువనేశ్వరి పరిశీలించారు. అరకును పర్యాటక ప్రదేశంగా ప్రోత్సహించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

## మూడో స్థానంలో ట్రెండ్ అవుతున్న జెండా సభ

అమరావతి: టీడీపీ-జనసేన ఉమ్మడిగా జెండా పేరుతో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సభ ఎక్స్‌లో దేశవ్యాప్తంగా మూడోస్థానంలో ట్రెండ్ అవుతోంది. తెలుగు జన విజయం పేరుతో ట్రెండ్ అవుతోంది. ఎక్స్(ట్విట్టర్)లో నెటిజన్లు భారీ సంఖ్యలో మద్దతు తెలుపుతున్నారు.




## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

### రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది... మనది రైతు ప్రభుత్వం: సీఎం జగన్

- సాక్షి వార్త



### నిప్పులాంటి నిజం

***రైతుభరోసాలో రాష్ట్ర నిధుల నుంచి ఒక్కో రైతుకు జగన్ ఇచ్చింది రూ.37,500 మాత్రమే. రూ.67వేలు ఇచ్చాననే జగన్ మాట అబద్ధం. కేంద్రం ఒక్కో రైతుకు రూ.30వేలు ఇచ్చింది నిజం. చంద్రన్న పాలనలో రైతు రుణమాఫీంఅన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కో రైతుకు లక్ష రూపాయలకు పైగా లబ్ధి పొందింది నిజం. తమది రైతు ప్రభుత్వమని చెప్పుకునే జగన్... ఈ క్రింద ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా?***

- చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఉంటే.. 4, 5 విడతల రుణమాఫీ కింద ఒక్కొక్క రైతుకు రూ.40వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.15 వేలు చొప్పున రూ.75 వేలు కలుపుకుని మొత్తం ఐదేళ్లలో 1,15,000 వరకు వచ్చి ఉండేవి. జగన్ ఇస్తోంది ఐదేళ్లలో కేవలం రూ.37,500 మాత్రమే.
- చంద్రన్న పాలనలో రైతు రుణమాఫీంఅన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రూ.21వేల కోట్ల లబ్ధి చేకూర్చారు. ఒక్క రైతు రుణమాఫీకే రూ.15,278 కోట్లు ఖర్చు చేశారు.
- రైతు భరోసా కింద జగన్‌రెడ్డి ఏడాదికి ఒకేసారి రూ.13,500 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి మూడు విడతల్లో రూ.7,500 మాత్రమే చెల్లిస్తున్నారు. కేంద్ర ఇచ్చే రూ.6వేలు తానే ఇస్తున్నట్టు జగన్ అబద్ధాలు చెబుతూ రైతుల్ని మోసం చేస్తున్నారు.
- 64 లక్షల మందికి రైతు భరోసా వర్తింపజేస్తామని హామీ ఇచ్చి 52 లక్షలకు కుదించారు.
- 15.36 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి.. లక్ష మందికే కుదించారు. రైతులకు కులాలు ఆపాదించిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది.
- దేశంలోనే ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది. ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ.2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక సర్వేలో తేలింది.
- రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇప్పటివరకు 4వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.రాష్ట్రంలోని రైతులపై రూ.1,91,970.26 కోట్ల రుణభారం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. అత్యధిక రుణభారం ఉన్న రాష్ట్రాల్లో దేశంలోనే ఏపీ 2వ స్థానంలో నిలిచింది.
- ఏ పంటకూ మద్దతు ధర లభించడం లేదు. ఆర్బీకేలతో ఆర్భాటమే తప్ప రైతుకు ఒరిగిందేమీ లేదు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధి కింద ఆదుకుంటామని చెప్పి దగా చేశారు. 57 నెలల్లో రైతులకు వేలకోట్ల సాయం అందించామంటూ అబద్ధాలు, అర్ధసత్యాలతో ప్రకటనలు ఇస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు.
- రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం డబ్బుకు కూడా తన జేబులో నుంచి ఇస్తున్నట్లు మోసపు ప్రకటనలు ఇస్తున్నారు. రైతులకు ఉచిత కరెంట్ చంద్రన్న ప్రభుత్వం కూడా ఇచ్చింది. అంకెల గారడీ తప్ప రైతులకు జగన్‌రెడ్డి చేసిందేమీ లేదు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు.
- చంద్రన్నపాలనలో రైతులకు రూ. లక్ష వరకు సున్నావడ్డీ, రూ. లక్ష పైన రూ.3లక్షల వరకు పావలా వడ్డీ అమలయ్యేది. ఇప్పుడు లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఉన్న పావలా వడ్డీ రుణాలను రద్దు చేశారు. రైతులకు వడ్డీ లేని రుణాలిస్తామని, ఇందుకు ఏటా రూ.4వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి మాట తప్పారు.
- జగన్‌రెడ్డి పాలనలో రైతులు అన్ని విధాల నష్టపోయారు. చంద్రన్న ప్రభుత్వం ద్వారానే అన్నదాతలకు మేలు జరుగుతుంది. రైతు బాగుపడాలంటే సైకో జగన్ పోవాలి.

# జెండాపై పవన చంద్రులు

## తాడేపల్లిగూడెం సభలో ట్రెండ్ సెట్ చేసిన అధినేతలు

- చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల స్ఫూర్తిదాయక ప్రసంగాలు
- ఫర్‌ఫెక్ట్ కెమిస్ట్రీ
- ఆలోచన... ఆవేశాల మేలు కలయిక
- భావం ఒకటే.. భాషలు వేరు...
- విధ్వంసక జగన్‌రెడ్డిని కడిగేసిన అగ్రనేతలు
- పలు ప్రశ్నలకు దీటుగా జవాబిచ్చిన పవన్‌కళ్యాణ్
- ఉత్సాహంతో ఊగిపోయిన లక్షలాది సభికులు
- తాడేపల్లిప్యాలెస్‌ను తాకిన విజయదుందుభి



తాడేపల్లిగూడెం, చైతన్యరథం: యుద్ధం ఎలాంటిదైనా గెలవడానికి లోతైన ఆలోచనతో కూడిన ప్రణాళిక, కదనక్షేత్రంలో వీరులకు పోరాట శక్తినిచ్చే ఉత్తేజపూర్వక ఆవేశం ఎంతో అవసరం. మరీ ముఖ్యంగా ప్రత్యర్థి అధికారమదంతో కూడిన దాష్టీకుడైనప్పుడు. రాష్ట్రంలో త్వరలో ఎన్నికల కురుక్షేత్రయుద్ధం జరగనుంది. రణక్షేత్రంలో ఇరుపక్షాలు ఇప్పటికే మోహరించాయి. ఇతిహాసాల్లో ఆవిష్కరింపబడ్డ పలువురు దానవులను మించిపోయిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒకవైపు... పీడిత ప్రజల పక్షాన తెదేపా- జనసేన కూటమి మరోవైపు.

రాష్ట్ర ప్రజల సుస్థిర భవిష్యత్ కోసం జరగనున్న ఈ యుద్ధం రూపురేఖలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం తాడేపల్లిగూడెం వద్ద జరిగిన భారీ బహిరంగసభలో రాష్ట్ర ప్రజలందరికీ అర్థమయ్యేలా ఆవిష్కరించారు. ఈ యుద్ధంలో ప్రజల పక్షాన కూటమి గెలుపు ఆవశ్యకతను, రాక్షస సమానుడైన జగన్‌రెడ్డి ఓటమి అనివార్యతను తమ తమ రీతుల్లో ప్రజల మనసులకు హత్తుకునేలా వివరించారు. మూడు గంటలకు పైగా సాగిన కూటమి మొదటి ఉమ్మడి ప్రచార భేరి సంపూర్ణ విజయాన్ని సాధించింది. సభ ఆసాంతం ఇరు పార్టీలు తమ భాగస్వాముల పట్ల ఉన్న గౌరవాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు వెల్లడించారు. రెండు పార్టీలకు చెందిన పలువురు అగ్రనాయకుల ప్రసంగాల్లో స్పష్టంగా వెల్లడైన ఈ వైఖరి తెదేపా-జనసేన కూటమిల బలాన్ని రెట్టింపు చేసిందని పరిశీలకులు ముక్తకంఠంతో అంటున్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు దాదాపు చెరో 40 నిమిషాలు ప్రసంగించారు. ఉమ్మడి కూటమి మొదటి ప్రచార భేరి సభను చారిత్రాత్మక దినంగా చంద్రబాబు వర్ణిస్తే.. అహంకారంతో విర్రవీగుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి యుద్ధాన్ని చూపిస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎంతో ప్రణాళికాబద్ధంగా చంద్రబాబు నవ్యాంధ్ర ఏర్పాటు, రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిత కోసం 2014-19 కాలంలో తమ ప్రభుత్వం చేసిన శ్రమ, పవన్ కళ్యాణ్ అందించిన మద్దతు, దాని ఫలితాలు, 2019లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన తీరును, నవ్యాంధ్ర పున:నిర్మాణం కోసం వచ్చే ఎన్నికల్లో కూటమి గెలుపు అవసరాలను కళ్లకు కట్టినట్లు వర్ణించారు. అనంతరం ప్రసంగించిన పవన్ కళ్యాణ్ తన సహజమైన రీతిలో అదే సందేశాన్ని ఎంతో ఆవేశంతో సభికులను ఉత్తేజపరుస్తూ వివరించారు. లోతైన ఆలోచన, ఉత్తేజపూర్వకమైన ఆవేశాల ఈ మేలు కలయిక సూపర్ హిట్ కాంబినేషన్ అని, ఈ సంకీర్ణంతో విజయం తథ్యమని సభకు హాజరైన పలువురు నాయకులు, శ్రేణులు, పరిశీలకులు ముక్తకంఠంతో వ్యాఖ్యానించారు. సాధారణంగా సభల్లో అందరికన్నా సీనియర్ చివర్లో ప్రసంగిస్తారు. 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన గతం చంద్రబాబుకు ఉన్నా కూటమి భాగస్వామి పవన్ కళ్యాణ్ చివరిగా ప్రసంగించడం... ఒకరు ఎక్కువ కాదు ..ఒకరు తక్కువ కాదు అని సభలో చంద్రబాబు చెప్పినదానికి అక్షర రూపమని పలువురు వ్యాఖ్యానించారు. ఇరు పార్టీల మధ్య పైనుంచి కిందిస్థాయి వరకు పటిష్టమవుతున్న 'ఫర్‌ఫెక్ట్ కెమిస్ట్రీ'కి ఇది అద్దం పట్టింది.

### ఫర్‌ఫెక్ట్ కెమిస్ట్రీ

చంద్రబాబు రాజకీయ దురంధరుడని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించినప్పుడు.. ప్రశ్నించే శక్తిగల సత్తా ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని చంద్రబాబు అన్నప్పుడు సభికుల కరతాళ ధ్వనులు ఆ ప్రాంత మంతా ప్రతిధ్వనించాయి.

మరో సూపర్‌స్టార్ నందమూరి బాలకృష్ణ ప్రసంగించడానికి వచ్చినప్పుడు, పవన్ కళ్యాణ్ తన సీటులో నుండి లేచి వచ్చి బాలకృష్ణ చేయిపట్టుకొని పైకి లేపి విజయసంకేతాన్ని ప్రదర్శించినప్పుడు సభా ప్రాంగణం మార్మోగింది. చంద్రబాబు ప్రసంగం ముగించి వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ ఆయన్ను ఆలింగనం చేసుకోవడం, పవన్ కళ్యాణ్ ప్రసంగం అనంతరం చంద్రబాబు అదేరీతిన చేయడం లక్షలాది సభికులను ఉద్విగ్నతకు గురి చేసింది.

తాడేపల్లిగూడెం సభకు 'జెండా' అని పేరెందుకు పెట్టారో పవన్ కళ్యాణ్ వివరించి ఇరు పార్టీల శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపారు. వైసీపీ మూకల ఎటువంటి దాష్టీకాలనైనా ధీరోదత్తంగా... అవసరమైతే కర్రల సాయంతో ఎదుర్కోవాలనే సందేశాన్ని ఇవ్వడానికే ఆ పేరు పెట్టామని చెప్పినప్పుడు శ్రేణుల హర్షధ్వానాలు ఆకాశాన్ని తాకాయి.

ఇద్దరు అగ్రనాయకులు సభా వేదికపైకి వచ్చాక చంద్రబాబు జనసేన జెండాను, పవన్ కళ్యాణ్ తెలుగుదేశం జెండాను పట్టుకొని చిరునవ్వుతో ఊపుతూ లక్షలాది సభికులను ఉత్తేజితులను చేశారు. దీంతో ఏర్పడిన సుహృద్భావ వాతావరణం సభ చివరి వరకు కొనసాగి ఇరు పార్టీల అగ్రనాయకులు తమ తమ శ్రేణులకు ఇవ్వాలనుకున్న సందేశాన్ని ఎంతో ప్రభావవంతంగా ఇవ్వడానికి తోడ్పడింది.

అంచనాలకుమించి తాడేపల్లిగూడెం ఉమ్మడి మొదటి ప్రచార భేరి భారీ విజయాన్ని సాధించి ప్రత్యర్థుల గుండెల్లో కేక పుట్టించింది. ఈ కేక తాడేపల్లి ప్యాలెస్‌ను గట్టిగా తాకి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గుండెల్లో గుబులు రేపింది.







# వైసీపీకి అథఃపాతాళమే!

- వామనుడిలా జగన్‌ను తొక్కేస్తాం
- సిద్ధానికి మరిచిపోలేని యుద్ధాన్నిద్దాం
- పొత్తు గెలవాలి- జగన్ పోవాలి
- ఇదే మన ఎన్నికల నినాదం
- సొంత కష్టంతోనే పార్టీ నడుపుతున్నా
- నాతో నడిచేవాళ్లే.. నావాళ్లు
- కలహించుకుంటే శత్రువుతో పోరాడలేం
- మరోసారి జగన్ వస్తే సర్వనాశనమే
- తల్లీచెల్లిని తరిమితే సైకో అనే అంటారు
- "జెండా" ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్

తాడేపల్లిగూడెం (చైతన్యరథం): సిద్ధం... సిద్ధం... అంటున్న వైఎస్ జగన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో మరిచిపోలేని యుద్ధం ఇద్దామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, వీటన్నింటికీ సమాధానం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. జనసేన- తెలుగు దేశం పార్టీల పొత్తు గెలివాలి... జగన్ పోవాలని పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడులో జనసేన -తెలుగుదేశం పార్టీలు సంయుక్తంగా తెలుగు జన విజయ కేతనం "జెండా" భారీ బహిరంగ సభ నిర్వహించాయి. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు వేదికనుంచి నాయకులకు, శ్రేణులకు, ప్రజలకి అభివాదం చేసి ఇరు పార్టీల జెండాలను రెపరెపలాడించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ -మన పోరాటానికి, విజయానికి స్ఫూర్తి జెండా. 2024 సార్వత్రిక ఎన్నిల్లో ఇరు పార్టీల పొత్తు విజయానికి స్ఫూర్తిగా సభకు జెండా అని నామకరణం చేశాం. ఎలక్షన్ బూత్‌ల్లో వైసీపీ రౌడీలు, గూండాలు దౌర్జన్యాలకు పాల్పడితే ఇదే జెండా కర్రతో వాళ్లకు బుద్ధి చెప్పొచ్చు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్లు అద్దాల్లా మెరిసిపోతున్నాయని,చదువులు పూర్తవ్వగానే విదేశాల్లో ఉద్యోగాలు వచ్చేస్తున్నాయని, మర్డర్లు, మానభంగాలు సినిమాల్లో తప్ప బయటెక్కడా లేవని వైసీపీ నాయకులు చెబుతున్నారు. రోడ్ల మీద ప్రయాణించాలంటే రోజుల సమయం పడుతోంది. అందుకే ఆర్థికంగా కొంచెం కష్టమైనా హెలికాప్టర్లు తీసుకొచ్చి తిరుగుతున్నాం. ఓజీ పారితోషికంతో రాజకీయ సభలకు వెళ్తున్నా.

### ఆ ఐదుగురూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..

మాట్లాడితే క్లాస్ వార్ ... క్లాస్ వార్ అని మాట్లాడే జగన్... రాష్ట్రాన్ని ఐదుగురికి తాకట్టు పెట్టాడు. జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మిథున్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి... వీళ్లయిదుగురు ప్రాంతాలతో సంబంధం లేకుండా పంచాయతీలు చేస్తూ కోట్లు కొల్లగొట్టి మనల్ని తిప్పలు పెడుతున్నారు. దీనిపై ఎవరైనా మాట్లాడితే వాళ్లపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. వైసీపీ గూండాయిజాన్ని చూసి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీ వెనుక నేను, రాజకీయ ఉద్దండులు చంద్రబాబు ఉన్నాం. మా నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలను బెదిరించినా... తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలను భయపెట్టాలని చూసినా మక్కెలు విరగొట్టి మడత మంచం మీద పడుకోబెడతాం.



### వామనుడిలా అథఃపాతాళానికి తొక్కుతాం

నేను తీసుకునే నిర్ణయాల్లో నా వ్యక్తిగత స్వార్థం ఉండదు. రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రజాకంటకుడి పాలన నుంచి ప్రజలను విముక్తి చేయడానికే పొత్తు నిర్ణయం తీసుకున్నాను. రాజకీయాల్లో సహకారం, సంఘర్షణ పక్కపక్కనే ఉంటాయి. 2024 సహకరించాల్సిన సమయం. మనం సహకారం అందించకుంటే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోతుందని పవన్ వివరించారు. మనలో మనం కలహించుకుంటే ప్రజాకంటకుడు మళ్లీ పీట మెక్కుతాడు. చంద్రబాబులాంటి వ్యక్తితో పొత్తు పెట్టుకున్నామంటే దానికొక కారణముందన్నారు. చంద్రబాబు ఒక నగరాన్ని నిర్మించిన వ్యక్తి. రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలను తీసుకురాగలరు. ఆయన అనుభవం రాష్ట్రానికి మేలు చేస్తుందని పొత్తు పెట్టుకున్నాం. పొత్తులో భాగంగా 24శాసనసభ స్థానాలు తీసుకుంటే ఇంతేనా? అని వైసీపీ వాళ్లు మాట్లాడుతున్నారు. వాళ్లకు తెలియని విషయం ఏమిటంటే...బలి చక్రవర్తి కూడా వామనుడు మూడు అడుగులు అడిగితే ఇంతేనా అన్నాడు. నెత్తి మీద కాలు పెట్టి అథఃపాతాళానికి తొక్కితే కాని దాని లోతు ఎంతన్నది తెలియలేదు. రేపు ఎన్నికల ఫలితాల్లో కూడా వైసీపీ వాళ్లకు మనం ఎంతన్నది తెలుస్తుంది. ఇంతింతై వటుడింతై అన్న చందంగా వైసీపీని అథఃపాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కళ్యాణ్ కాదు... నా పార్టీ జనసేన పార్టీ కాదు అని పవన్ ఉద్వేగంతో మాట్లాడారు.

### రాత్రికి రాత్రే రోడ్లు వేశారు

2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ఒక్క శాసనసభ స్థానం గెలిస్తేనే వైసీపీ వణికిపోయింది. రోడ్ల దుస్థితిపై రాజమండ్రి పర్యటనకు వస్తున్నానంటే 10వ తరగతి ప్రిపేర్ అవుతున్న విద్యార్థిలా రాత్రికి రాత్రే రోడ్లు వేశారు. ఒక్క సీటు గెలిస్తేనే పరిస్థితి అలా ఉందంటే... రేపు 24 సీట్లు గెలిస్తే ఊహించుకోండి. వ్యూహం నాకు వదిలేయండి. జగన్ మాట్లాడితే నాకు వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడతాడు. నేను ఆయన వ్యక్తిగతం జీవితం గురించి మాట్లాడాలంటే టన్నుటన్నుల సమాచారం ఉంది. జూబ్లీహిల్స్ సొసైటీ పెట్టినప్పటి నుంచి ఆయన నాకు తెలుసు. జగన్ ఇంతవరకు నా మంచితనం మాత్రమే చూశాడు. ఇక ఇప్పుడు యుద్ధం చూస్తాడు అని హెచ్చరించారు.

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రిని 53 రోజులు కక్ష కట్టి వైసీపీ నాయకుడు జైల్లో నిర్బంధించారు. ఆయన సతీమణిని వైసీపీ నాయకులు అనరాని మాటలన్నారు. ముక్కుపచ్చలారని చిన్నారి సుగాలి ప్రీతిని అత్యాచారం చేసి హత్యచేస్తే ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పుల పాలై కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే ఈ వైసీపీ నాయకుడు ఆదుకోలేదు. కౌలు రైతుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసంచేసిన వ్యక్తి జగన్. నేను వీళ్లకు ఈ రోజు నిలబడకపోతే రేపు మన నాయకులకు, జనసైనికులకు కష్టం వస్తే ఎవరూ రారు. గోబెల్స్ లా ప్రచారం చేసుకుంటున్న జగన్‌కు చివరకు గోబల్స్‌కు పట్టిన గతే పడుతుందని పవన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

### మోడీగారు అప్పుడే చెప్పారు

జగన్ మూడు ముక్కల ముఖ్యమంత్రి. ఎవరైనా అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలి. ఈ ముఖ్యమంత్రి రాజధాని వికేంద్రీకరణ చేశాడు. నేను మరోసారి ఉద్ఘాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే రాజధాని. 2014 లో నరేంద్రమోదీయే చెప్పారు. జగన్ అధికారంలోకి వస్తే ఆంధ్రాను స్కాం ఆంధ్రాగా మారుస్తాడని. ఈ రోజు రాష్ట్రాన్ని దోపిడీ ఆంధ్రాగా జగన్ మార్చాడని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధిలేక వలసలు వెళ్లిపోతున్నారని, ఎంతసేపూ సంక్షేమం అందిస్తున్నాం...సంక్షేమం అందిస్తున్నాం అని మాట్లాడుతున్నారు. మీ తాత సంపాదించిన ముల్లె నుంచి ప్రజలకు ఇస్తున్నావా అని నిలదీశారు. ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు పెట్టి.. మీదేదో ఇచ్చినట్లు బిల్డప్ ఎందుకు? సీపీఎస్ పేరిట ప్రభుత్వ ఉద్యోగులను మోసంచేశాడు. ఇళ్లపట్టాల పేరుతో ప్రజలను మోసం చేశాడని దుయ్యబట్టారు. యువత కూడా ఒక్కసారి ఆలోచన చేయాలి. రూ.10 వేలు చేతిలో పెట్టే ముఖ్యమంత్రి కావాలా? లేక మీరు రూ.లక్ష సంపాదించే మార్గం చూపించే ముఖ్యమంత్రి కావాలా? మీరే నిర్ణయించుకోండి. మనం చిన్న ఉద్యోగం చేయాలంటే కాండాక్ట్ సర్టిఫికేట్ కావాలి. ముఖ్యమంత్రి, గుండా ఎమ్మెల్యేలకు కాండాక్ట్ సర్టిఫికేట్ అవసరం లేదా? మనల్ని పాలించేవాడు మనకంటే ఉన్నతంగా ఉండాలి. అంతే తప్ప దొంగల్ని, దోపిడీదారులను ఎన్నుకుంటే మనమే బాధపడాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ పజలకు నచ్చజెప్పారు.

### పోల్ మేనేజ్మెంట్ తెలుసా?

జనసైనికుల సిద్ధంగా ఉన్నా... ప్రజలు మన వైపు ఉన్నా... పోల్ మేనేజ్మెంట్ మనకు తెలుసా? అన్ని బూట్ లకు ఏజెంట్లు ఉన్నారా? అనేది మనమంతా ఆలోచించాలి. ఇదంతా అర్థం చేసుకొనే పొత్తుకు సిద్ధపడ్డాను. ప్రజాస్వామ్యాన్ని నెగ్గించడం కోసం కాస్త తగ్గాను. కొంతమంది మద్దతుదారులు నా నిర్ణయాన్ని ప్రశ్నిస్తున్నారు. జగన్‌వాళ్ల బాబాయ్‌ను మర్డర్‌చేసినా... లక్షల కోట్లు దోచుకున్నా... దళితుడిని చంపి డోర్ డెలవరీ చేసినా వాళ్ల మద్దతుదారులు ఆయన్ను వెనకేసుకొస్తారు. నేనుపదేళ్లలో ఎలాంటి అవినీతి చేయకపోయినా... ఇప్పటి వరకు పదవులు అనుభవించకపోయినా.. కష్టపడి సంపాదించిన సొమ్ము పార్టీ కోసం ఖర్చు చేసినా నన్ను ప్రశ్నిస్తారు. మీరు నిజంగా నా వాళ్లు అయితే నాతో నడుస్తారు. నన్ను శంకించేవాడు నా వాడు ఎప్పటికీ కాదని తెగేసి చెప్పారు.

### తల్లి, చెల్లిని తరిమేసినవాడిని సైకో అనకపోతే ఏమంటారు..?

పవన్ కళ్యాణ్‌తో స్నేహమంటే చచ్చేవరకు... పవన్ కళ్యాణ్‌తో శత్రుత్వం అంటే అవతలివాడు పోయే వరకు అన్నారు పవన్. జగన్ ఇద్దరు కలిస్తే చూడలేడని, నలుగురు నవ్వుకుంటే ఓర్వలేడని, పదిమంది పచ్చగా ఉంటే భరించలేడని ఎద్దేవా చేశారు. బాబాయ్‌ను చంపి, సొంత తల్లి, చెల్లిని తరిమేసినవాడిని ఏమంటారు... దాష్టీకుడు, సైకో అంటారు. జగన్‌కు తెలిసినంత వరకు పవన్ కళ్యాణ్ అంటే మూడు పెళ్లిళ్లు రెండు విడాకులు అని మాట్లాడతాడు. నాలుగు పెళ్లిళ్లు అని కూడా అంటాడు. నాకు నాలుగో పెళ్లి ఎప్పుడు జరిగిందో నాకే తెలియదు. ఒకవేళ నాలుగో పెళ్లాం జగనై ఉండొచ్చు. అందుకే నాలుగో పెళ్లాం అంటూ మాట్లాడతాడని ఎద్దేవా చేశారు. నిజానికి పవన్ కళ్యాణ్ అంటే ... ఎగిరే జాతీయ జెండా, ఆంధ్ర ప్రజల భవిష్యత్తు, కన్నీళ్లు తుడిచే చేయి, పెద్దోళ్ల భుజంపై కండువా, ప్రాణాలు కాపాడే 108, ఆడబిడ్డలకు అండగా ఉండే రాఖీ... నిన్ను పాతాళానికి తొక్కే వామనుడు. తాడేపల్లిగూడెం నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నాను. వైసీపీ విధ్వంస పాలనకు చరమ గీతం పాడుతాం. శాంతి, సుస్థిరత ఏర్పాటు చేస్తాం. పొత్తు గెలవాలి జగన్ పోవాలి. వైసీపీ నేలమట్టం అవ్వాలి" అన్నారు పవన్ కల్యాణ్.

### సలహాలిచ్చేవాళ్లు కాదు... యుద్ధం చేసేవాళ్లు కావాలి

ముఖ్యమంత్రి జగన్‌లా మన దగ్గర లక్షల కోట్ల ఆస్తులు లేవు. తెలుగుదేశం పార్టీలా అనుభవం ఉన్న వ్యవస్థలు లేవు. నియోజకవర్గానికి రూ.50 కోట్లు ఖర్చు చేసే నాయకులు లేరు. ఇటుక ఇటుక పేర్చి ఇళ్లు కడుతున్నాం. అతి త్వరలోనే కోట కడతాం. సామాన్యుడి రాజకీయం చేస్తే వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. అధికారం ఎప్పుడు వాళ్ల కోటలోనే ఉండాలనుకుంటున్నారు. మనం వ్యూహాలు వేస్తే భరించలేకపోతున్నారు. సామాన్యుడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో వైసీపీకి చూపిస్తాం. పొత్తులు పెట్టుకుంటాం... వైసీపీ ఫ్యాక్షన్ కోటలు బద్దలు కొడతాం. నాకు సలహాలు సూచనలు అవసరం లేదు. యుద్ధం చేసే నాయకులు కావాలి. జగన్ దాష్టీకానికి ఎదురొడ్డి నిలబడే యువత కావాలి. నాకు సలహాలిచ్చే వాళ్లకు ఒకటే చెబుతున్నాను. సొంత బాబాయ్‌ని హత్య చేసినవాడు.. తోడబుట్టిన చెల్లిని గోడకేసి కొట్టినవాడితో యుద్ధం చేస్తున్నాం. మనం యుద్ధం చేస్తేనే జగన్‌లాంటి దుర్మార్గుడు తగ్గుతాడు. యుద్ధం చేసి కూలగొడితేనే మూల కూర్చుంటాడు అని పవన్ ఉద్వేగంతో మాట్లాడారు.





# గిరిజన సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

- గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు
- జగన్ పాలనలో గిరిజన సంక్షేమ పథకాలు రద్దు చేశారు
- గిరిజనుల భవితవ్యం చంద్రబాబు గెలుపుతోనే సాధ్యం
- గిరిజన మహిళల ముఖాముఖిలో భువనేశ్వరి వ్యాఖ్యలు

పాడేరు: గిరిజన ప్రాంతాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయమని,గిరిజన ప్రాంతాలపై చంద్రబాబుకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయని టీడీపీ అధినేత చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెల వాలి పాడేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా పాడే రులోని గిరిజన మహిళలతో భువనేశ్వరి బుధవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా గిరిజనులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ గిరిజనుల కోసం గతంలో చంద్రబాబు అనేక పథకాలు తెస్తే జగన్ వచ్చాకవాటిని రద్దుచేశాడని విమర్శించారు. గిరిజనులు అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలనే దూర దృష్టితో చంద్రబాబు అనేకపథకాలను ప్రవేశపెట్టి అమ లు చేశారు. గిరిజనులు విదేశాల్లో చదువు కోవాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని అమలు చేశా రు. గిరిజన గర్భిణులు, బాలింతలకు గిరి గోరుముద్ద, చిన్నారులకు బాలామృతం పథకాలు అమలు చేశారు. పుట్టిన బిడ్డల కోసం ఎన్టీఆర్ బేబీకిట్ పథకాన్ని అమలు చేశారు. ప్రసవించిన అనంతరం తల్లీబిడ్డలను ఇంటికి సురక్షితంగా చేర్చేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకాన్ని అమలు చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఫీడర్ అంబులె న్సులుపెట్టి వైద్యసదుపాయాలు అందుబాటులోకి తెచ్చా రు. గిరిజన బిడ్డల కోసం బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. ఇలాంటి మంచి మంచి పథకాలను జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక రద్దుచేసి గిరిజనులకు సంక్షేమాన్ని దూరం చేశాడు. వైసీపీ ప్రభుత్వం పని రద్దుచేయడం, కూలదోయడమే నని భువనమ్మ మండిపడ్డారు.

### అరకును ప్రమోట్ చేసిన చంద్రబాబు

అరకు ప్రాంతం విశిష్టతను ఈ దేశానికి, ప్రపంచా నికి చాటి చెప్పేందుకు చంద్రబాబు ఎంత కష్టపడ్డారో అరకు ప్రాంతం ప్రజలందరికీ తెలుసు. చంద్రబాబు గిరిజన ప్రాంతాలకు చేసిన అభివృద్ధిపై నాకు దాదాపు పావుగంట పాటు వివరించారు. తెలుగుదేశం పాలన లో అభివృద్ధిలో దూసుకుపోయిన గిరిజన ప్రాంతాలు నేడు సరైన రోడ్లు కూడా లేని దుస్థితికి వచ్చాయంటే దానికి కారణం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం. అరకు అంటే ఎవరికైనా గుర్తుకొచ్చేది అరకు కాఫీ... అరకు కాఫీ అభివృద్ధికి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం గతం లో ఎవరూ ఇవ్వలేదు. అరకు కాఫీని వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. అరకు ప్రాంతంలో పండే పంటలకు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుది. అరకు కాఫీని ఇంగ్లాండ్, ప్యారిస్, ఇతర దేశాల్లో ప్రమోట్ చేసి అంత ర్జాతీయంగా అరకు కాఫీకి ఖ్యాతిని సంపాదించిన వ్యక్తి చంద్రబాబు. కుటుంబాన్ని, సన్నిహి తులను పక్కనపెట్టి రాష్ట్రం కోసం, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం చంద్రబాబు కష్టపడి పనిచేశారు. గిరిజనులు కూడా చంద్రబాబుపై ఎనలేని ప్రేమాభిమానాలు చాటుకున్నా రు.చంద్రబాబును అక్రమంగా ఆరెస్టు చేసిన సమయం లో గిరిజన ప్రాంతాలన్నీ తల్లడిల్లాయి. శాంతియుత ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేసిమాకు అండగా నిలిచారు.వైసీపీ ప్రభుత్వం శాంతియుత నిరసనలు చేసి న వారిపై అక్రమకేసులు పెట్టి జైళ్లకు పంపింది. మహి ళలను కూడా స్టేషన్లకు తీసుకెళ్లి అర్ధరాత్రివరకు స్టేషన్ల లోనే నిర్బంధించి కర్కశంగా వ్యవహరించారని భువనమ్మ అన్నారు.



## నేను శాశ్వతం కాదు... ఈ రాష్ట్రం శాశ్వతం...

*- చంద్రబాబు సందేశం వివరించిన భువనమ్మ*

"మీ పిల్లలు పెద్దవాళ్లు అయ్యేసరికి నేను ఉంటానో లేదో తెలియదు. కానీ ఈ తరం బాగుండాలి, వచ్చే తరం చల్లగా ఉండాలనేదే నా ఆలోచన. రాష్ట్ర కుటుంబ పెద్దగా దీన్ని నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను శాశ్వతం కాదు... ఈ రాష్ట్రం శాశ్వతం.. పూర్తవ్వనున్న పోలవరం శాశ్వతం... నిర్మితమవుతున్న అమరావతి శాశ్వతం... రాయల సీమలో పారే నీరు శాశ్వతం... మాతృభాష శాశ్వతం.. తెలుగుతల్లి, తెలుగునేల శాశ్వతం...అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను." అని చంద్రబాబు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇచ్చారని భువనమ్మ వివరించారు. ఆయనకు కుటుంబం, పదవులు ముఖ్యం కాదు. ఈ రాష్ట్రం, రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు ముఖ్యం. అంతిమ నిర్ణయం మీదే అని భువనమ్మ అన్నారు.

## లీడర్ అంటే చంద్రబాబు

ప్రజల కోసం ఏ కష్టమొచ్చినా నిలబడి, పోరాడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేవాడే నిజ మైన లీడర్. ఏ తప్పూ చేయకుండా, కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి చంద్రబాబు. కష్ట కాలంలో ఉండి కూడా ప్రజల కోసం ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు. ప్రజలకు జరుగుతున్న అన్యా యంపై, ప్రభుత్వ దోపిడీ విధానాలపై పోరాడిన వ్యక్తి చంద్రబాబు. డబ్బులు కోసం, తమ ఖజానాలు నింపుకోవడం కోసం అడ్డొచ్చిన వారిని తొలగించు కుంటూ వెళ్లేవారిని ఏమనాలని భువనేశ్వరి ప్రశ్నించారు.

### జగన్ పాలనలో గంజాయి, లిక్కర్, శాండ్ మాఫియాలో ఏపీ నంబర్ వన్

చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు తీసుకురావడంలో ఏపీ నంబర్ వన్‌గా ఉండేది. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏపీని గంజాయి, డ్రగ్స్, కల్తీ లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలు, రైతుల ఆత్మ హత్యల్లో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లారు.

రాష్ట్ర ప్రజలకు తాత్కాలిక పథకాలను ఇచ్చి, దీర్ఘ కాలిక ప్రయోజనాలను దూరంచేస్తున్న మోసకారి ప్రభు త్వం వైసీపీ ప్రభుత్వమని భువనమ్మ విమర్శించారు.

### ప్రశ్నిస్తున్నారనే చంద్రబాబు అరెస్టు

వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్నారనే కోపం తోనే చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు పెట్టి అక్ర మంగా 53రోజులు జైల్లో నిర్బంధించారు. చంద్రబాబు ను అరెస్టు చేసి మా కుటుంబాన్ని, చంద్రబాబును రోడ్డు మీదకు రాకుండా చేయాలని జగన్ ప్రభుత్వం కుట్ర చేసింది. అయినా చంద్రబాబు, మేము ఎక్కడా అధైర్య పడలేదు. చంద్రబాబు జైల్లో ఉండి కూడా తన అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మనస్తాపంతో మరణించిన కార్య కర్తల గురించి ఆలోచించారు తప్ప, అప్పుడు కూడా మా కుటుంబం గురించి ఆలోచించలేదు. చని పోయిన కార్యకర్తల ఇళ్లకు వెళ్లి,పరామర్శించి వారికి పార్టీ అండ గా నిలబడుతుందనే ధైర్యాన్ని నింపాలని తాను కష్టం లో ఉన్న సమయంలో నాతో చంద్రబాబు చెప్పారు.

పార్టీ అంటే, కార్యకర్తలంటే చంద్రబాబుకు అంత ప్రాణం.. ఆయన బలం కార్యకర్తలు,మహిళలు. చంద్ర బాబును మరిన్ని కేసుల్లో ఇరికించి ప్రజలకు దూరం చేయాలని వైసీపీ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నింది కానీ... వాళ్ల వల్ల కాలేదని భువనేశ్వరి అన్నారు.

### డబ్బు ఎక్కడుంటే అక్కడుంటారు

పేదలు, బడుగు బలహీన వర్గాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన వర్గాల పక్షాన నిలబడే వ్యక్తి చంద్రబాబు. 2014-19 పాలనలో ఏపీకి అనేక పరి శ్రమలు, కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు తీసుకొచ్చిన కంపెనీలను కమీషన్ల కోసం వేధించి పక్క రాష్ట్రాలకు వాటిని తరిమేసి రాష్ట్ర యువతకు ఉపాధి లేకుండా చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. జగన్ సహా వైసీపీ నాయకులందరూ

- (మిగతా వివరాలు 8లో)

## వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ శూన్యం

జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర మహిళలకు రక్షణ కరువైంది. పంచాయతీ పంపు రావడం లేదని, ప్రభుత్వ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని తమ సమస్యకు పరిష్కారం చూపాలని చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంకు చెందిన హంసవేణి టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసింది. తమకు వ్యతిరేకంగా టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసిందనే కోపంతో అక్కడి వైసీపీ నేతలు హంసవేణి రెండు కళ్లను పీకేశారు. హంస వేణికి ఓ వికలాంగుడైన కుమారుడు ఉన్నాడు.. భర్త లేడు. ఈ కుటుంబానికి దిక్కెవరు? ఆ కుటుంబం ఎలా బ్రతకాలి? ఇవేవీ వైసీపీ నాయకులు, జగన్మోహన్ రెడ్డి పట్టవు. తమను ప్రశ్నిస్తే, తమకు అడ్డొస్తే మహిళలు అని కూడా చూడకుండా దాడులు, అకృత్యాలకు పాల్ప డుతున్నారు. జగన్ పాలనలో మహిళలపై దాడుల్లో ఏపీని ముందు వరుసలో నిలబెట్టారు. మహిళల మిస్సింగ్ కేసులు ఏపీలోనే ఎక్కువ నమోదవుతున్నాయి. మహిళలంతా ఒక్కసారి ఆలోచించాలి... చంద్రబాబు పరిపాలనలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? లేదు. ఎవరి పరిపాలన వస్తే మహిళలు సురక్షితంగా, ధైర్యంగా ఉం టారో మహిళలే తేల్చుకోవాలి. మహిళాశక్తి చాలా బల మైనది... మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు. పురుషులకు మహిళలు ఎందులోనూ తీసిపోరు అనే విషయాన్ని ప్రతి మహిళ గుర్తుపెట్టుకోవాలని భువనేశ్వరి ఉద్బోధించారు.



# గిరిజన సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

(7వ పేజీ తరువాయి)

ఎక్కడ డబ్బు ఉంటే అక్కడ వాలిపోతుంటారు. రాష్ట్ర ప్రజలు.. నేడు మన చేతిలోకి పథకాల ద్వారా ఎన్ని డబ్బులు వచ్చాయి అనేది కాకుండా... దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పనిచేసే నిజమైన నాయకుడు ఎవరో ఆలోచించాల్సిన సమయం వచ్చింది. లీడర్ ఎవరో, దోపిడీ దారుడు ఎవరో ప్రజలే తేల్చుకోవాలని భువనమ్మ హితవు పలికారు.

### నాలుగున్నరేళ్లుగా టీడీపీ కార్యకర్తలపై హింసాకాండ

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి టీడీపీ కార్యకర్తలపై దాడులు, హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ అవినీతిని, దోపిడీ విధానాలను ప్రశ్నించినవారిని వైసీపీ నేతలు దారుణంగా చంపేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలను, కల్తీ మద్యాన్ని ప్రశ్నించిన కార్యకర్తలను వైసీపీ నేతలు అత్యంత క్రూరంగా రోడ్డుపైనే చంపేశారు. నాలుగున్నరేళ్లలో టీడీపీ కార్యకర్తలపై దాడి జరగని రోజు లేదు. అక్రమ కేసులుపెట్టి జైళ్లలో మగ్గబెడుతున్నారు. టీడీపీ కార్యకర్తలంతా ఒక్కటవ్వాల్సిన సమయం వచ్చింది. రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తును నిలబెట్టుకునే అవకాశంత్వరలో మన చేతికి రాబోతోంది. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా, నిజా యితీగా జరిగేలా ప్రతి కార్యకర్త చొరవ తీసుకోవాలని భువనమ్మ పిలుపు ఇచ్చారు.

### రాష్ట్రం బాగుండాలనే భార్యాబిడ్డలను వదిలి లోకేష్ పాదయాత్ర

వైసీపీ చేతిలో నలిగిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేయాలని నిర్ణయించుకుని మాతో చెప్పాడు. పదవుల కోసం కుటుంబ సభ్యులనే చంపుకుంటున్న ఈ వైసీపీ నేతలు..పాదయాత్ర



చేస్తే లోకేష్‌ను ఏమైనా చేస్తారేమో అని భయపడ్డాను. అయినా రాష్ట్ర యువత, భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అన్ని వర్గాలను చైతన్య వంతం చేయాలనే ఉద్దేశంతో లోకేష్‌ను ఆశీర్వదించి ముందుకు పంపించాను. 226 రోజులు, 3132 కిలో మీటర్లు లోకేష్ పాదయాత్ర చేశాడు. ఇది సామాన్య మైన విషయం కాదు. భార్య, చిన్న బిడ్డను వదిలేసి 8నెలలు రోడ్డుపైనే లోకేష్ మీలో ఒకడిగా తిరిగాడు. అన్నివర్గాల ప్రజలతో మమేకమైవారి కష్టాలను తెలుసు కున్నాడు. వారికి బంగారు బాటలు వేయడానికి ప్రణా ళిక సిద్ధం చేసుకున్నాడని భువనమ్మ తెలిపారు.

### ఎన్నికల్లో అడ్డు తగిలితే తొక్కుకుంటూ ముందుకెళ్లడమే

రానున్న ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవి. దోపిడీదారులు మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని కుట్రలు చేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలంతా ఏకతాటిపైకి రావాలి. పార్టీని గెలిపించుకునేందుకు ముందుకు కదలాలి. ఎన్నికల్లో అధికారపార్టీ ఏదైనా అవకతవకలకు పాల్పడితే సైకిల్ తొక్కుకుంటూ ముందుకెళ్లినట్లు అవినీతిపరుల అగడాలను తొక్కుకుంటూ ముందుకెళ్లిపోవాలి. ఎక్కడా వెనక డుగు వేయొద్దు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని బలంగా వాడాలి. ప్రజా వ్యతిరేకులను ఓటు అనే ఆయుధంతో ఓడించాలి. రాష్ట్రం బాగుపడాలంటే... యువత,మహిళల భవిష్యత్తు బాగుండాలంటే పసుపుజెండా ఎగరాలి. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలి. గిరిజనుల భవితవ్యం చంద్రబాబు గెలుపుతోనే సాధ్యం అని ప్రతి గిరిజన బిడ్డ గుర్తు పెట్టుకోవాలని భువనమ్మ ఉద్ఘాటించారు.





పాడేరులోని శ్రీ శ్రీ శ్రీ కొండ మోదమ్మ అమ్మవారిని దర్శించుకున్న భువనేశ్వరి



### నిజం గెలవాలి, చోడవరం, యలమంచిలి నియోజకవర్గాల షెడ్యూల్: 29-02-2024.

ఉదయం 10:00 నర్సీపట్నం రాత్రి బస కేంద్రం నుండి పర్యటన ప్రారంభం.

10:15 - చోడవరం నియోజకవర్గం, రోలుగుంట మండలం, జేపీ అగ్రహారం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

11:05- చోడవరం నియోజకవర్గం, రోలుగుంట మండలం, కొవ్వూరు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

11:55 - చోడవరం నియోజకవర్గం, రావికమతం మండలం, గంపవానిపాలెం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

మధ్యాహ్నం: 1:55 - చోడవరం నియోజకవర్గం, బుచ్చయ్యపేట మండలం, ఆర్.భీమవరం గ్రామం లో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

సాయంత్రం:4:05 - యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, అరబుపాలెం గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

4:45- యలమంచిలి నియోజకవర్గం, మునగపాకల మండలం, వడ్రపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

5:10- యలమంచిలి నియోజకవర్గం, మునగపాకల మండలం, వడ్రపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

## గిరిజన మహిళలతో ముఖాముఖిలో ప్రశ్నోత్తరాలు



**శ్రీలత:** మా ప్రాంతంలో పండించే పసుపు, మిరియాలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. కానీ వీటికి గిట్టుబాటు ధర రావడంలేదు. వీటికి సంబంధించిన యూనిట్లు ఇక్కడ లేక యువతకు ఉపాధి అవకాశాలు దూరమవుతున్నాయి. మా పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మీరు ఏం చేస్తారు?

**భువనేశ్వరి:** మీ పంటలకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తే....మీ ఉత్పత్తులకు మంచి రేట్లు వస్తాయి. దీని కోసం వచ్చే చంద్రబాబు ప్రభుత్వం దృష్టిపెడుతుందని నేను గట్టిగా చెప్పగలరు. ఎందుకంటే అరకు కాఫీని ఆయన ఎలా ప్రమోట్ చేశారో మీరు చూశారు. గిరిజనులకు మేలు జరుగుతుంది అంటే ఆయన తప్పక దృష్టి పెడతారు. మీ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తారు. ఈ పర్యటనలో నా అనుభవాలను కూడా చంద్రబాబుకి చెపుతాను. గిరిజనుల కష్టాలు తీర్చేందుకు మంచి ప్రణాళికలు అమలు చేయమని కోరతాను.



**వసంత కుమారి:** మా ప్రాంతంలో ఎటు చూసినా అందమైన ప్రకృతి, జలపాతాలు, దృశ్యాలు కనిపిస్తాయి. మా ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే యువతకు ఉపాధి లభిస్తుంది. మీ వైపు నుంచి ఎలాంటి సాయం చేస్తారు?

**భువనేశ్వరి:** రోజు రోజుకూ డిమాండ్ పెరుగుతున్న రంగం టూరిజం. మన రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి. సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. అడవులు, జలపాతాలు ఉన్నాయి. ఇలాంటి ప్రకృతి వద్దకు వస్తే ఎంతో హాయిగా ఉంటుంది.
ఇప్పుడు ప్రజలు కూడా పర్యాటక ప్రాంతాల పర్యటనలకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వాలు మంచి సౌకర్యాలు కల్పిస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. చంద్రబాబు మొదటి నుంచి టూరిజం అభివృద్ధిపై శ్రద్ధ పెట్టారు. టూరిజంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువ అని ఆయన భావిస్తారు. కొత్తగా మనం ఏమీ చేయాల్సిన అవసరం లేదు...ఈ ప్రకృతిని కాపాడుకుందా...ఈ కొండకోనలను ప్రమోట్ చేస్తే చాలు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కచ్చితంగా మీ ఉత్పత్తులకు, మీ ప్రాంత టూరిజానికి డిమాండ్ పెరుగుతుంది.



**ఉపస్విక:** అమ్మా... 53 రోజులు చంద్రబాబు జైల్లో ఉండే మీరు రాజమండ్రిలోనే ఉన్నారు. ఆ రోజులను ఎలా గడిపారు. ఆ బాధను ఎలా తట్టుకున్నారు. ఓవైపు ఆయన జైల్లో ఉన్నారనే బాధ... మరోవైపు రోజూ అధికార పార్టీ తప్పుడు ప్రచారం? ఆ సమయంలో మీ ఆలోచనలు ఎలా ఉండేవి?

**భువనేశ్వరి:** దయచేసి ఆ విషయాన్ని అడిగి గుర్తు చేయొద్దు. ఆ ఘటన తరువాత ఇప్పటికీ నేను కోలుకోలేదు. మేము పడిన బాధ ఏమోకానీ చంద్రబాబు కోసం రాష్ట్ర ప్రజలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారుపడిన ఆవేదనవెలకట్టలేనిది. కార్యకర్తలు ఆయనపై చూపిన ప్రేమ మరువలేనిది. మాకు కష్టకాలంలో అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు పాదాభివందనాలు. చంద్రబాబుపై మా కుటుంబం, నేను చూపే ప్రేమకంటే రాష్ట్ర ప్రజలు చూపే ప్రేమే ఎక్కువ. ఈ విషయం నాకు ఇప్పుడు అర్థమైంది.



**దుర్గాలక్ష్మి:** మీరు ఎప్పుడైనా... మా గిరిజన ప్రాంతాల్లో వాడే ఉత్పత్తులను వాడారా? మా తేనె రుచి చూస్తారా?

**భువనేశ్వరి:** తప్పకుండా గిరిజన ఉత్పత్తులు, తేనె తీసుకుంటాను. మీరు నాకోసం తీసుకురావడం కంటే మీ చంద్రబాబుని దృష్టిలో పెట్టుకునే తీసుకొచ్చి ఉంటారు. మీ అభిమానాన్ని కాదనను. మీరు ఇచ్చే కానుక తీసుకుంటాను.

చైతన్యరథం

# చిరువ్యాపారులకు ఆశీలు ఫీజు రద్దు

## నారా లోకేష్ హామీ




- యువనేత చేతులమీదుగా యూరోకార్టుల పంపిణీ
- మంగళగిరిలో చిరువ్యాపారులకు మరోవరం
- తొలుత పైలెట్ ప్రాజెక్టుగా మంగళగిరిలో
- విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు

మంగళగిరి: టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిరువ్యాపారులకు ఆశీలు ఫీజు రద్దుచేస్తా మని యువనేత లోకేష్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చిరు వ్యాపారుల జీవనోపాధికి ఇప్పటికే వివిధ రూపాల్లో చేయూతనిస్తున్న యువనేత నారా లోకేష్ బుధవారం మరోపైలట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఎన్ఆర్ఐ టీడీపీ సహకారంతో చిరువ్యాపారుల ఆదాయాన్ని కనీసం 50శాతం పెంచేదిశగా అధునాతన యూరోకార్టు సేవలను లోకేష్ ప్రారంభించారు. రోడ్లవెంట టిఫిన్ బండ్లపై వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులకు పాశ్చాత్య దేశాల్లో మాదిరి అధునాతన సదుపాయాలతో కూడిన యూరోకార్టు (అధునాతవ తోపుడుబండ్లు)లను యువనేత అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం పేరుతో కుడి చేత్తో రూ.10 ఇచ్చి, ఎడమచేత్తో రూ.100 లాగేస్తున్నారని అన్నారు. వీధి వ్యాపారులకు వడ్డీలేని రుణాల పేరుతో 10వేలు ఇస్తున్నారని, ఇదే సమయంలో ఆశీలు పేరుతో ఏటా రూ.10,800 లాగేస్తున్నారని తెలిపారు. చిరువ్యాపారులు ఎక్కడైతే రోజువారీ బళ్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారో, వారికి అక్కడే లైసెన్సులు ఇచ్చి పోలీసు వేధింపులు లేకుండా చేస్తామని తెలిపారు. చిరువ్యాపారుల బళ్లవద్ద చెత్తను మున్సిపాలిటీల ద్వారా సేకరించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. యూరోకార్టులు పొందిన లబ్ధిదారులకు బ్యాంకుద్వారా వర్కింగ్ క్యాపిటల్ సమకూరుస్తున్నందున అడ్డగోలు వడ్డీల బెడద ఉండదని తెలిపారు. శుభ్రత విషయంలో 5 స్టార్ హెూటల్స్‌కి దీటుగా వెస్టిన్ హెూటల్ మేనేజ్‌మెంట్ స్కూల్ ప్రతి నిధులతో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ అధునాతన యూరోకార్టుల వల్ల చిరువ్యాపారుల ఆదాయం 50 శాతం వరకు పెరుగుతుందని లోకేష్ అన్నారు.

### యూరోకార్టుల ప్రత్యేకతలివే!

అధునాతంగా రూపొందించిన యూరోకార్టులు తేలికగా శుభ్రం చేసుకోవడానికి అనువుగా ఉంటాయి. శుభ్రత విషయంలో వెస్టిన్ హెూటల్ మేనేజ్‌మెంట్ స్కూల్‌ప్రతినిధులు ముందుగా చిరువ్యాపారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. చిరువ్యాపారులకు అవసరమైన రోజువారీ సరుకులను ఆర్డర్‌పై వేర్వేరు బ్రాండెడ్ స్టోర్స్.. బండి దగ్గరకే పంపేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ లావాదేవీలకి అవసరమైన బ్యాంకు సేవలను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందిస్తుంది.రోజువారీ వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతోపాటు యూరోకార్టు స్క్రీన్‌పై ప్రకటనల ద్వారా కూడా మరికొంత ఆదాయం లభించే అవకాశం ఉంది. ఎన్ఆర్ఐ టీడీపీకి చెందిన ప్రవాస భారతీయుడు గుంటుపల్లి జయకుమార్, మురళి రాపర్ల సహకారంతో బుధవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని ఇంటివద్ద యువనేత నారా లోకేష్ చేతులమీదుగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. చిరువ్యాపారుల ఆదాయంతోపాటు జీవనప్రమాణాలు పెంచడానికి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం.. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే రాబోయే ప్రజాప్రభుత్వంలో దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరించాలని భావిస్తున్నట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. మొదటి దశలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో 50 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి యూరోకార్టులు అందజేసారు. అందులో కొంత మంది లబ్ధిదారులకు లోకేష్ స్వయంగా తన నివాసం వద్ద యూరో కార్టులు అందజేసారు. తమ కుటుంబ పోషణకు యూరో కార్టులు ఎంతగానో ఉపయోగపడతాయి అని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నేతలు, ఎన్ఆర్ఐ టీడీపీకి చెందిన గుంటుపల్లి జయకుమార్, మురళీ రాపర్ల, యూరో కార్ట్ డిజైనర్ కృష్ణం రాజు, వెస్టిన్ ట్రైనర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.





















# సూపర్ - 6 పథకాల ప్రచారం ప్రతి గడపను తాకాలి

- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- ఇల్లు లేని వారికి సొంతిళ్లు నిర్మించే బాధ్యత నాది
- పనితీరు ప్రామాణికంగానే పదవులు
- క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిల భేటీలో లోకేష్





ఉండవల్లి: చంద్రబాబు సూపర్-6లో పొందుపరిచిన హామీలను ప్రతి గడపకు వెళ్లి తెలియజేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. సూపర్-6 అనేది పేద, మధ్యతరగతి ప్రజల మేనిఫెస్టో అన్నారు. బుధవారం ఉండవల్లిలో తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్, మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్, దుగ్గిరాల మండలాలకు చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలతో లోకేష్ విడివిడిగా భేటీ అయ్యారు.



ఈ సందర్భంగా మంగళగిరి నియోజక వర్గంలో రైతాంగం, మహిళలు, యువత ఎదుర్కొంటు న్న అనేక సమస్యలను లోకేష్ దృష్టికి నేతలు తీసు కొచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ... 2019 లో ఎన్నికల సమయంలో కేవలం 20రోజులు ముందు మాత్రమే మంగళగిరి నియోజకవర్గానికి వచ్చా. దీంతో నియోజకవర్గ ప్రజలకు చేరువ కాలేకపోవడంతోనే ఓడిపోయాం. అయినా ఐదేళ్లుగా మంగళగిరిలో తిరుగుతూ సంక్షేమ కార్యక్రమాలను సొంత నిధులతో అమలు చేస్తున్నా. గెలిస్తే ఇంకెంత సంక్షేమాన్ని అమలు చేస్తానో ప్రజలకు వివరించండి.నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గతంలో వేరు...ఇప్పుడు వేరు. బూత్, క్లస్టర్, యూనిట్ వారీగా ఎవరు పని చేస్తున్నారో పరిశీలిస్తున్నా. 80 ఏళ్లు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. 80ఏళ్లు పైబడిన వారు ఎందరు ఉన్నారో గుర్తించి వారితో ఓటు వేయించేలా ప్రయత్నించండి. కొంతమంది ఓటర్లు ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లి ఉంటారు. వారి ఓట్లు ఉన్నాయా... తొలగించారా... దొంగఓట్లు చేర్చారా అన్నది పరిశీలించాలి. మంగళగిరిలో నేను గెలిస్తే కాల్వకట్టల వెంబడి ఇళ్లు తొలగిస్తారని తప్పుడు ప్రచారం చేశారు. కానీ గెలిచాక వైసీపీ నేతలే మంగళగిరి నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పేదల ఇళ్లు కూలగొట్టారు. ముఖ్యమంత్రి జగన్ ఇంటి వద్ద పేదలు ఉండటమే నేరం అన్నట్లు అర్ధరాత్రి పేదలను బయటకు తరిమి ఇళ్లు కూల్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇళ్ల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో జరగదు... వారికి పట్టాలు అందిస్తాం.. వసతులు కూడా కల్పిస్తాం. సొంతిల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత నాది. ఇంటికి పట్టాలు లేని వారికి పట్టాలు కూడా అందిస్తాం. అటవీ భూముల్లో, రైల్వే స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. పక్కనే కృష్ణానది ఉన్నా తాగునీటి సమస్యకు ఇబ్బంది పడుతున్నారు. పలుచోట్ల ఇప్పటికీ సరైన మౌలిక సదుపాయాలు లేవు. అధికారంలోకి వచ్చాక వాటిని యుద్ధప్రాతిపదికన కల్పిస్తాం. ఇప్పటికే ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. అధికారంలోకి వచ్చాక స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిద్దాం. మంగళగిరిని మోడల్ నియోజకర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. గత ఎన్నికల సమయంలో వైసీపీ నేతల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయారు. రాజధాని మార్పుతో తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రజలు నష్టపోయారు. ఐదేళ్లుగా మంగళగిరి ప్రజలను విజయసాయిరెడ్డి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి పట్టించుకోలేదు... ఇన్ని రోజులు ఎక్కడికి వెళ్లారు? మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి నియోజకవర్గంలో తిరుగుతున్నారు.

అధికారంలోకి వచ్చాక తాడేపల్లి, ఉండవల్లి పరిధిలో యూ1 జోన్ ఎత్తేస్తాం. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ వ్యవస్థలను రద్దు చేసే ఉద్దేశం మాకు లేదు. వాటిని స్థానిక సంస్థలతో కలిసి పని చేసే విధంగా బలోపేతం చేస్తాం. రైతులు, స్వర్ణకారులు, చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాకు స్పష్టమైన అవగాహన ఉంది..అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తాం. పని తీరు ప్రామాణికంగానే పదవులు ఇస్తాం. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా... ఆదుకుంటా. ఈ ప్రభుత్వం పథకాలు రద్దు చేస్తోంది...మన ప్రభుత్వం వచ్చాక మళ్లీ అందిద్దాం. గెలుస్తున్నాం అని నిర్లక్ష్యం వద్దని లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ నాయకుడు పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.





## టీడీపీలో చేరిన వైసీపీ యువజన విభాగం నేత సుభాని

### పసుపుకండువా కప్పి ఆహ్వానించిన యువనేత లోకేష్

ఉండవల్లి: మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. వైసీపీకి గుడ్ బై చెబుతున్న నేతలు యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పడవల మహేష్ అధ్వర్యంలో మంగళగిరి పట్టణ వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మరో 60 కుటుంబాలు బుధవారం టీడీపీలో చేరాయి. వీరికి యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ నాయకుడు పెమ్మసాని చంద్రశేఖర్, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల కురుక్షేత్రంలో

# అభినవ కౌరవులకు ఓటమే



- జగన్ పాలనలో వ్యవసాయం సర్వనాశనం
- టీడీపీ-జనసేన శ్రేణుల్లో చిచ్చు పెడుతున్న జగన్‌రెడ్డి
- తాడేపల్లిగూడెం ఉమ్మడి సభలో వక్తలు

తాడేపల్లిగూడెం, చైతన్యరథం: రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో 151 మంది అభినవ కౌరవులకు ఓటమి తప్పదని టీడీపీ-జనసేన తొలి ఉమ్మడి బహిరంగ సభ లో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. జగన్ పరిపాలనలో రైతులకు అన్నీ కష్టాలేనని, వ్యవసాయాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. దేశంలోనే రైతుల ఆత్మ హత్యల్లో ఏపీ మూడోస్థానంలో ఉండడం సిగ్గుచేటన్నా రు. ఈ సభలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీగా జనం తరలివచ్చిన ఈ సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సిద్ధమా అని రోడ్డెక్కిన వాడిని ఓడించడానికి మొదలు పెట్టిన యుద్ధంలో తొలి అడుగు ఈ సభ అని పేర్కొన్నారు. టీడీపీ శ్రామికుల చెమటబిందువు నుంచి పుట్టిన పార్టీ అన్నారు. జనంలో పుట్టిన జనసేన, టీడీపీ పొత్తు ఈ రాష్ట్రంలో చరిత్ర సృష్టించబోతోందన్నారు. కార్మికుల నుంచి పారిశ్రామిక వేత్తలవరకు అందరూ కోరుకున్న పొత్తు ఇది అని, రైతు లు కోరుకున్న పొత్తు ఇది అని, రెండు పార్టీలు సమన్వ యంతో పనిచేస్తే 160కి పైగా సీట్లు వస్తాయన్నారు.



### రైతులను నట్టేట ముంచిన జగన్

**- బాలకృష్ణ**

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీ ఆర్ బడుగుబలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా నిలిచారని, ఆయన ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, చంద్రబాబు కూడా అదే క్రమశిక్షణ కొనసా గించారన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు అనే వాడికి ఉనికి లేకుండా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే బ్యాచ్ ఏదో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని.ఏంచేశారో చర్చిద్దాం రమ్మంటేరారని, కానీ ఏదో ప్రగల్భాలు పలుకు తుంటారని ఎద్దేవా చేశారు.టీడీపీకి ఉన్న బలం.. పార్టీ కార్యకర్తలేనన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కులాలు, మతాల పేరుతో చిచ్చుపెడు తున్నారని ధ్వజమెత్తారు.

### పొత్తు చారిత్రక అవసరం: కొణతాల



జనసేన సీనియర్ నేత కొణతాల రామకృష్ణ మాట్లా డుతూ రాష్ట్రంలో దోపిడీ పాలవ జరుగుతోందన్నారు. టీడీపీ-జనసేన పొత్తు చారిత్రక అవసరంగా పేర్కొన్నా రు. కురుక్షేత్ర యుద్ధంలో చంద్రబాబు, పవన్ విజయ ఢంకా మోగిస్తారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి అం దరూ కలిసి పనిచేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పొత్తు ఎంతో అవసరమన్నారు. ప్రజలు కోరుకుంటున్న పొత్తు విజయవంతంగా ముందుకు వెళ్తుందని ఆశాభా వాన్ని వ్యక్తంచేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం టీడీపీ-జనసేన వల్లే సాధ్యమౌతుందన్నారు.

### మన జెండా ఎగరాలి: కొల్లు



మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన జెండా ఎగరాలన్నారు.సిద్ధం అంటున్నజగన్‌కు యుద్ధం అంటే ఏమిటో చూపాలన్నారు. మాయ మాటలు చెప్పి జగన్ అధికారంలోకి వచ్చారని, మళ్లీమోసం చేసేందు కు ప్రజలవద్దకు జగన్ వస్తున్నారని.జాగ్రత్తగా ఉండాల ని అన్నారు. టీడీపీ-జనసేన శ్రేణుల్లో చిచ్చుపెట్టేందుకు జగన్‌రెడ్డి శతవిధాలా యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.

### విజయం మనదే: షరీఫ్



శాసనమండలి మాజీ ఛైర్మన్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి భారీ మెజారిటీతో అధికారం లోకి రాబోతోంద న్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడుపుతుందన్నారు. టీడీపీ హయాంలో పేదలకు పలురకాల సంక్షేమ పథకాలు అందాయన్నారు. వైసీపీ వచ్చాక అభివృద్ధి కుంటుపడిం దన్నారు. రాష్ట్ర ప్రజల బతుకులు రోడ్డునపడ్డాయని, దుష్టపాలన అంతానికి అందరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు.



### దోచింది మొత్తం కక్కిస్తాం: నిమ్మల



టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే ధాన్యాగారమని, కానీ ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయం చేసే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి రైతు వ్యతిరేక కార్యక్రమాలే ఇందుకు కారణమన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీని ఎత్తివేశాడని తెలిపా రు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది.రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉందని, దీనిబట్టి రాష్ట్రాన్ని జగన్ ఎలా భ్రష్టుపట్టిం చాడో అర్థమవుతోందన్నారు. జగన్ దోచుకున్న మొత్తాన్ని తెలుగుదేశం - జనసేన ప్రభుత్వంలో కక్కిస్తామన్నారు.

### కృష్ణార్జునుల్లా కలిశారు: రఘురామ



ఎంపీ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ చంద్ర బాబు,పవన్ కల్యాణ్ కృష్ణార్జునుల్లా కలిశారని, రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో అభినవ కౌరవులు 151 మంది ని తుదముట్టిస్తారన్నారు. దుర్మార్గ పాలన అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశ నం చేసిన వ్యక్తి చరిత్రపుటల్లో కలిసే సమయం వచ్చిం దన్నారు.మూడు రాజధానులని చెప్పారని,వాటి అడ్రస్సే లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు రాజధాని చేశారని ఎద్దేవాచేశారు. కూటమి అభ్యర్థిగా వచ్చే ఎన్ని కల్లో నరసాపురం ఎంపీగా పోటీ చేస్తానన్నారు. జై టీడీపీ, జై జనసేన, జై బీజేపీ అంటూ ప్రసంగం ముగించారు.

### అన్ని వర్గాలనూ మోసం చేశారు: బొమ్మిడి



జనసేన సీనియర్ నేత బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఐదేళ్ల రాష్ట్ర ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. వైసీపీ మరోసారి వస్తే రాష్ట్రప్రజలు పొట్ట చేతి లో పట్టుకుని వలసలు వెళ్లే పరిస్థితి వస్తుంద న్నారు. అన్ని వర్గాలను నాశనం చేసిన ఘనత జగనదేనన్నారు.

## టూకీగా..

### రుషికొండ తవ్వకాలపై విచారణ వాయిదా

అమరావతి:విశాఖపట్నంలోని రుషికొండపై అక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖకు నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

### అలా చేస్తే ఈసీ ఆదేశాలు ధిక్కరించినట్లే

కాకినాడ: రానున్న ఎన్నికల్లో వాలంటీర్లను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని చూస్తే ఎన్నికల సంఘం(ఈసీ) ఆదేశాలను ధిక్కరించినట్లే అవుతుందని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ స్పష్టంచేశారు.ఎన్నికల విధులకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఈసీ చెప్పినా, కోర్టు ఆదేశించినా... దానికి భిన్నంగా అధికారపార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు.కాకినాడలో బుధవారం నిర్వహించిన ఓటు వేద్దాం -ప్రజాస్వామ్యాన్ని బలోపేతంచేద్దాం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ఉపఎన్నికల్లో నకిలీ ఈఆర్‌వో పనిచేశారు. ఎన్నికల్లో ఇలా నకిలీ అధికారులు పనిచేయడం ఆందోళన కలిగిస్తోంది. ఓటర్ల వివరాలను వాలంటీర్లు అధికార పార్టీకి అందిస్తున్నారు. వైకాపా కోసం వాలంటీర్లు కష్టపడాలన్న మంత్రుల వ్యాఖ్యలను ఖండిస్తున్నా. అధికారులు ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి. నిర్లక్ష్యం చేస్తే ఎన్నికలసంఘం దృష్టికి తీసుకెళ్తామని నిమ్మగడ్డ చెప్పారు.

### ఈనాడు కార్యాలయంపై దాడి: నివేదిక కోరిన ప్రెస్ కౌన్సిల్

ఢిల్లీ: ఈనాడు కార్యాలయంపై దాడి ఘటనపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించింది. కర్నూలులో జరిగిన ఈ ఘటనను సుమోటోగా స్వీకరించింది. దాడిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈనెల 20న కర్నూలులోని ఈనాడు కార్యాయంలపై వైకాపా కార్యకర్తలు దాడికి తెగబడిన విషయం తెలిసిందే.

### గృహప్రవేశానికి ముందే కూలిన జగనన్న ఇల్లు

రాయదుర్గం: అనంతపురం జిల్లా రాయదుర్గం జగనన్న కాలనీలో గృహ ప్రవేశానికి ముందే కూలిన ఇల్లు కూలిపోయిన ఘటన కలకలం సృష్టించింది. మల్లాపురంలో మార్చి 1న గృహప్రవేశం ఉండగా మంగళవారం సాయంత్రం ఇంటి పైకప్పు కూలిపోయింది. కూలినప్పుడు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇంటి నిర్మాణ కాంట్రాక్టు స్థానిక వైసీపీ కౌన్సిలర్ భర్త సత్యనారాయణ చేపట్టటం గమనార్హం. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ. 1.80 లక్షల బిల్లు రాగా, లబ్ధిదారు హేమజ్యోతి మరో రూ. 1.30లక్షలు కాంట్రాక్టర్‌కు చెల్లించారు. శుక్రవారం గృహప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటుండగా ఇంటి పైకప్పు కూలిపోయింది. కాంట్రాక్టర్ నాసిరకంగా ఇల్లు నిర్మించారని లబ్ధిదారు ఆరోపిస్తోంది.

### సాగర తీరంలో భారీ పాము కళేబరం



విశాఖ: విశాఖపట్నంలోని సాగర్‌నగర్ బీచ్ పరిసరాల్లో భారీ పాము కళేబరం కనిపించింది. దీనిని చూసిన స్థానికులు భయాందోళనకు గురై.. మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీనిని 'నల పాము'గా గుర్తించారు. ఈ పాములు సముద్రంలో చాలా లోతులో సంచరిస్తాయని అధికారులు చెప్పారు. వీటితో ప్రయో జనంలేని కారణంగా మత్స్య కారులు తమ వలకు చిక్కి నా వీటిని విడిచిపెడతారన్నారు. ఇలాంటి సమయాల్లో నల పాములు భయానికి గురయి ప్రాణాలు కోల్పోతాయని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన రాయలసీమ విద్యార్థి జేఏసీ నేతలు



ఉండవల్లి: రాయలసీమకు చెందిన వివిధ విద్యార్థి సంఘాల నేతలు టీడీపీలో చేరారు.పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో బుధవారం రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఛైర్మన్ బీ శ్రీనివాసులు, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బీ నాగరాజు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ...జాబ్ కేలండర్ పేరుతో యువతను వైసీపీ మోసం చేసిందని, ఈ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి యువత తగిన బుద్ధి చెప్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో సీ రాజు(రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ కో కన్వీనర్), కే చంద్రశేఖర్ (రాయలసీమ యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్), జీ లక్ష్మణ్ (రాయలసీమ యూనివర్సిటీ జేఏసీ కో కన్వీనర్), పీ వెంకటేష్(ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు), టీ నవీన్ కుమార్(రాయలసీమ విద్యార్థి జేఏసీ), సీ ఏసేపు (ఏపీ నిరుద్యోగుల వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షుడు), మహబూబ్ బాషా(మైనారిటీ హక్కుల పోరాట సమితి), కే శ్రీనివాసులు, కే నవీన్(రాయలసీమ పరిరక్షణ సమితి స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు), టీ మధు(ఏపీ నిరుద్యోగుల వేదిక నాయకుడు) తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు కో-ఆర్డినేటర్ గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై రెండు వారాల్లో నివేదిక ఇవ్వండి

- గనులశాఖకు హైకోర్టు ఆదేశం
- సమయం సరిపోదన్న ప్రభుత్వ న్యాయవాది
- వేరే గ్రహానికి వెళ్లి నివేదిక తేవాలా అని ధర్మాసనం ఆగ్రహం
- నివేదిక తప్పని తేలితే అధికారులదే బాధ్యత అని స్పష్టీకరణ



అమరావతి: ఏపీలో అక్రమ మైనింగ్‌పై హైకోర్టు సీరియస్ అయింది. అధికారులకు శిక్ష తప్పదని హెచ్చరించింది. గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వీరంకినాయుడు పాలెంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఎం ప్రభుదాస్ హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై బుధవారం విచారణ జరిగింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాస్ వాదనలు వినిపించారు. డీకే పట్టా భూమి 60 ఏకరాల్లో రెండు ఎకరాలకు అనుమతి తీసుకుని.. మొత్తం 60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి ఎవరినీ దరిదాపుల్లోకి రానివ్వకుండా మైనింగ్ చేస్తున్నారని ఫోటోలతో సహా న్యాయస్థానానికి ఆధారాలు చూపించారు. డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రశ్నించింది. అక్రమ మైనింగ్‌పై అనేక ఫిర్యాదులు కోర్టుకు వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఎన్నిసార్లు ప్రశ్నిస్తున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని మైనింగ్ శాఖను హైకోర్టు ఆదేశించింది. అయితే రెండు వారాల సమయం చాలదని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. దీంతో ఏదైనా వేరే గ్రహానికి వెళ్లి రిపోర్ట్ తేవాలా అని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదికలో తేడా ఉంటే స్థానికంగా ఉన్న న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, అనుమతి ఇచ్చిన మైనింగ్ జిల్లా అధికారులను కోర్టుకు పిలిపిస్తామని హైకోర్టు చెప్పింది. తప్పని తేలితే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని న్యాయస్థానం హెచ్చరించింది.

# సీఆర్‌జడ్‌లో నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

## యంత్రాలను సీజ్ చేసి నివేదిక ఇవ్వండి: హైకోర్టు

అమరావతి: విశాఖ జిల్లాలోని భీమిలి సాగర తీరంలో సీఆర్‌జడ్ (కోస్టల్ రెగ్యులేటరీ జోన్) నిబంధనలను ఉల్లంఘించి జరుగుతున్న నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సీఆర్‌జడ్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తున్నారని మూర్తి యాదవ్ పిటిషన్‌లో కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తదుపరి చర్యలకు ఆదేశించింది.

నిర్మాణ స్థలంలో సంబంధిత కట్టడాలకు వినియోగిస్తున్న యంత్రాలను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా ఆ నిర్మాణాలపై తమ ఆదేశాల అనంతరం తీసుకున్న చర్యలపై ఓ నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేసింది.

### నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

జిల్లాలోని భీమిలి పరిధిలో సాగర తీరానికి అతి సమీపంలో నిర్మాణాలు జరుగుతున్న అంశం ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. యంత్రాలను వినియోగించి ఇసుక దిబ్బలను ధ్వంసం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ విధ్వంసకాండలో తీరప్రాంత నియంత్రణ జోన్ నిబంధనలేవీ పాటించటం లేదని ఆరోపణలున్నాయి. భారీగా తవ్వకాలు సైతం చేపట్టారు. సముద్రానికి సమాంతరంగా ఓ ప్రహరీని కూడా నిర్మిస్తున్నారు.

### పట్టించుకోని అధికారులు

ఈ నిర్మాణాల్లో పర్యావరణ, అటవీ సంరక్షణ చట్టాలను పట్టించుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా అటువైపు అధికారులు కన్నెత్తయినా చూడడం లేదు. గత కొన్ని రోజుల క్రితం ఈ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వారి పరిశీలన అనంతరం కూడా నిర్మాణ పనులు జోరుగా సాగుతుండటం విమర్శలకు దారి తీస్తోంది. కొంతమంది ఫిర్యాదుల మేరకు మహానగరపాలక సంస్థ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశాలు జారీ చేసి నివేదిక ఇవ్వాలని కోరి, ఆ తరువాత మిన్నకుండిపోయారు. ఇప్పుడు జరుగుతున్నవి ప్రభుత్వ పెద్దలకు సంబంధించిన నిర్మాణాలు కాబట్టే, చర్యలు లేవనే విమర్శలున్నాయి.

# ప్రకాశం జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్

## ఒంగోలు ఎంపీ మాగుంట రాజీనామా

ప్రకాశం: అధికార వైసీపీకి ప్రకాశం జిల్లాలో మరోషాక్ తగిలింది. ఆ పార్టీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆయన ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ మాగుంట కుటుంబానికి ప్రకాశం జిల్లా రాజకీయ జన్మనిచ్చిందన్నారు. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు వచ్చి 33 సంవత్సరాలు గడిచాయన్నారు. అనేకసార్లు పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ పదవులకు పోటీ చేశామన్నారు. మాగుంట కుటుంబానికి అహం లేదు.. ఆత్మగౌరవం ఉందని.. ఆ గౌరవాన్ని నిలబెటుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తాడని ఆయన ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల వైసీపీని వీడుతున్నామన్నారు.వైసీపీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. వైసీపీ అధిష్టానం ఒంగోలులో మాగుంటని దూరంపెట్టింది. ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీఎం జగన్ తెరపైకి తెచ్చారు. వైసీపీలో పరిణామాలపై మాగుంట శ్రీనివాసులురెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన మీడియా సమావేశంలో ప్రకటించారు. మార్చి మొదటి వారంలో మాగుంట టీడీపీలో చేరనున్నట్లు సమాచారం.

# నెల్లూరు నగరంలో వైసీపీకి ఎదురుదెబ్బ

నెల్లూరు: నెల్లూరు నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ రాజీనామా చేశారు. ఆయనతోపాటు నలుగురు కార్పొరేటర్లు, మైనార్టీ నాయకులు, సీనియర్ నాయకులు వైసీపీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం నెల్లూరులో రూప్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ పురుడు పోసుకున్న ప్పటి నుంచి వైసీపీకి సేవ చేశానని.. పార్టీ కోసం పని చేసిన తాము బయటకు రావడం భావోద్వేగానికి గురి చేస్తోందన్నారు. ఈ మధ్య కాలంలో పార్టీలో జరిగిన పరిణామాలు మనసును బాధించాయని, పార్టీ కోసం కష్టపడ్డాం.. పోరాడాం.. పార్టీ మాది అనుకున్నామని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీకి రాజీనామా చేస్తున్నామని చెప్పారు. తనను ఆదరించిన నెల్లూరు నగర ప్రజలను మరువలేనన్నారు. సహచర నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ రాజకీయ నిర్ణయంపై తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీకుంటామన్నారు. తాను పార్టీకి రాజీనామా చేయడానికి నెల్లూరు నగర వైసీపీ అభ్యర్థి ఖలీల్ కారణం కాదన్నారు. ఖలీల్, తాను దశాబ్దాలుగా కలసిమెలసి తిరిగామని రూప్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## వైసీపీ 8వ జాబితా విడుదల

*గుంటూరు ఎంపీగా కిలారు రోశయ్య*

అమరావతి, చైతన్యరథం: ఏపీలో అధికార వైఎస్సార్‌సీపీ 8వ అభ్యర్థుల జాబితాలను విడుదల చేసింది. వైసీపీ పార్టీ సమన్వయకర్తల పేరిట మొత్తం ఐదుగురి పేర్లను పార్టీ ప్రకటించింది. గుంటూరు ఎంపీ స్థానం సమన్వయ కర్తగా కిలారు రోశయ్య, పొన్నూరు అసెంబ్లీ స్థానం సమన్వయకర్త అంబటి మురళీ,ఒంగోలు ఎంపీ సమన్వయకర్త గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కందుకూరు అసెంబ్లీస్థానం సమన్వయకర్తగా బుర్రా మధుసూదన్ యాదవ్, జీడీ నెల్లూరు నియోజకవర్గం సమన్వకర్తగా కల్లత్తూర్ కృపాలక్ష్మి పేర్లను వైసీపీ అధిష్ఠానం విడుదల చేసింది.

### ఘోర రైలు ప్రమాదం...

## 12 మంది మృతి

రాంచీ: జార్ఖండ్‌లో బుధవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. అసన్‌సోల్ డివిజన్ జంతారా ప్రాంతం లోని ఖల్‌జరియా రైల్వేస్టేషన్ సమీపం లో జరిగిన ప్రమాదంలో 12 మంది దుర్మరణం చెందారు.రైల్వే ట్రాక్ దాటు తున్న వ్యక్తులను బెంగళూరు-భాగల్ పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు బలంగా ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రం గా గాయపడ్డారు. సమాచారం అందు కున్న రైల్వే పోలీసులు, స్థానికులు ఘట నాస్థలానికి చేరుకుని సహాయక చర్య లు చేపట్టారు. క్షతగాత్రులను అంబు లెన్స్‌ల్లో సమీప ఆస్పత్రులకు తరలిం చారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.

# తప్పుడు లెక్కలతో జగన్‌రెడ్డి మోసం: సోమిరెడ్డి

- **ఐదేళ్లలో రైతుల కోసం జగన్‌రెడ్డి చేసిన ఖర్చు రూ. 28,758 కోట్లు మాత్రమే**
- **రూ. 1,84,567 కోట్లు ఖర్చు చేసినట్లు అసత్య ప్రచారం**

నెల్లూరు (చైతన్యరథం): ఐదేళ్లలో రైతుల కోసం వైసీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ. 28,758 కోట్లు మాత్రమేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. రూ. 1,84,567 కోట్లు ఖర్చు పెట్టామని జగన్‌రెడ్డి ఇచ్చిన ప్రకటన పచ్చి మోసం అన్నారు. నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ ఈ లెక్కలు తప్పుఅని నిరూపించేందుకు, వ్యవసాయ శాఖ మంత్రితో చర్చకు తాను సిద్ధం అన్నారు. నకిలీపత్రాలు, నకిలీ మద్యం వంటి కేసుల చరిత్ర కలిగిన మంత్రి కాకాణికి ఇలాంటి మోసపు ప్రకటనలు అలవాటే. మరి ఐఏఎస్ అధికారులేం చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూలుకు ముందు రైతుల్ని మోసం చేసేలా తప్పుడు ప్రకటన ఇచ్చిన వైసీపీ ప్రభుత్వంపై ఈసీ చర్యలు చేపట్టాలి. సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏ మాత్రం మానవత్వం ఉన్నా రైతు కుటుంబాలకు క్షమాపణ చెప్పాలి. ప్రజల డబ్బులో తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఈ రోజు రైతుల ఖాతాల్లో రూ.2 వేలు జమ పేరుతో తప్పుడు లెక్కలతో అధికారిక ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తున్నా. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ శాఖను మూసేసిన ప్రభుత్వమిది. 57 నెలల్లో రైతులకు ఒక లక్ష 84 వేల 567 కోట్లు సాయం చేశామని ప్రకటించుకోవడం పచ్చి మోసం. ధాన్యంతో పాటు ఇతర పంటల కొనుగోళ్ల నిమిత్తం 74 వేల కోట్లు ఖర్చు చేసి, అది రైతులకు ప్రభుత్వం చేసిన సాయంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. ధాన్యం కొని డబ్బులు ఇవ్వడం సాయం అవుతుందా. చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్.సీ.ఐకి అమ్ముకున్నారా లేక నదుల్లో నిమజ్జనం చేశారా. కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేయాలని చట్టమే చెబుతోంది. దానిని ఉచిత సాయమంటారా అని సోమిరెడ్డి నిలదీశారు.

ఇలాంటి దారుణమైన అబద్ధాలతో కూడిన ప్రకటనలు ఇస్తుంటే ఐఏఎస్ అధికారులు ఏం చేస్తున్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.57 వేల కోట్లు ఖర్చుపెట్టారంట. విద్యుత్ శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు ఉండగా, వ్యవసాయ శాఖ లెక్కల్లో ఖర్చుచేసినట్లు చూపడం విడ్డూరంగా ఉంది. ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలోనే రైతులు హార్స్ పవర్‌కు రూ.50 చొప్పున చెల్లిస్తే సరిపోయేది. నామమాత్రపు చార్జీతో జరిగిన ఈ విద్యుత్ సరఫరా కూడా ఉచితంగానే చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఉచిత విద్యుత్ అని వేల కోట్లు ఖర్చు చూపుతున్న జగన్ మోహన్ రెడ్డి 5 హెచ్‌పీ మోటారుకు ఏడాదికి రూ.1800 వసూలు చేస్తున్నారు. 3 హెచ్‌పీ మోటారుకు ఏడాదికి రూ.1,050 వసూలు చేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా వసూలు చేయలేదు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ కు రూ.1700 కోట్లు ఖర్చుపెట్టినట్టు ఆర్భాటం చేస్తున్నారు. ఊళ్లలోకి వెళితే రోజుకు కనీసం 7 గంటలు కూడా సరిగా ఏడవడం లేదని రైతులు వాపోతున్నారు. ఆ ఏడు గంటల్లో ఆరేడు సార్లు కోతలు పెడుతున్నారు.

### అక్వా రైతులను పిండేస్తున్నారు

ఆక్వా రైతులను ముంచేసిన జగన్మోహన్ రెడ్డి వారి కోసం రూ.3497 కోట్లు ఖర్చుపెట్టానని చెప్పడం దారుణం. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆక్వా విద్యుత్ చార్జీలను యూనిట్ కు రూ.2 చొప్పున వసూలు చేస్తే ఈ రోజు రూ.6 చొప్పున గుంజుతున్నారు. అప్పట్లో రైతుల అవసరాల మేరకు ట్రాన్స్‌ఫార్మర్లను ఉచితంగా సరఫరా చేశాం. ఈ రోజు రైతుల్ని దోచేస్తున్నారు. 63 కేవీ ట్రాన్స్ ఫార్మర్ కలిగిన ఆక్వా రైతుకు రెగ్యులర్‌గా వచ్చే కరెంటు బిల్లు కాక అదనంగా రూ.12,600 చెల్లించాలని డిమాండ్ నోటీసు ఇస్తున్నారు. ఇదేమిటని అడిగితే డిపార్టుమెంటులో పాత ఖర్చులకంట. ఇలాంటి పరిస్థితి ఎప్పుడైనా చూశామా అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

### అన్నీ తప్పుడు లెక్కలే

పూర్తిగా మూతేసిన డ్రిప్ ఇరిగేషన్ కు రూ.3385 కోట్లు ఖర్చుపెట్టారంట. అసలు ఊసేలేని వ్యవసాయ యాంత్రీకరణకు కూడా వెయ్యి కోట్లు ఖర్చుపెట్టామని చెబుతుండటం హాస్యాస్పదం. రైతు భరోసాకు రూ.34,288 ఖర్చుచేసినట్లు చూపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా పోను వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.20,788 కోట్లు మాత్రమే. వాస్తవంగా ఈ ఐదేళ్లలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి చేసిన ఖర్చు రూ.28,758 కోట్లు మాత్రమే. రూ.1.35 లక్షల కోట్లకు సంబంధించిన లెక్కలతో తప్పుడు ప్రకటనలు ఇచ్చారు. ఈ లెక్కలపై వ్యవసాయ శాఖ మంత్రితోనే చర్చకు నేను సిద్ధం. కల్తీ మద్యం, నకిలీ పత్రాల కేసులో ముద్దాయి అయిన వ్యక్తి మంత్రిగా ఇలాంటి తప్పుడు లెక్కలతో ప్రకటనలు ఇవ్వడం క్షమించారని నేరం. ఈ తప్పుడు లెక్కలతో ప్రకటనలు ప్రజల్ని మోసం, దగా చేయడమే. పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న క్రమంలో రైతుల్ని, రైతు కుటుంబాన్ని మోసం చేసేలా ప్రకటన ఇచ్చిన ప్రభుత్వంపై ఈసీ చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని రైతు బిడ్డలకు, రైతు కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. రైతుల ఆత్మహత్యల్లో జనాభా ప్రాతిపదిక తీసుకుంటే ఏపీని జాతీయ స్థాయిలో నంబర్ 1 స్థానంలో నిలిపిన ఘనత జగన్‌రెడ్డిది. కౌలు రైతుల ఆత్మహత్యల్లోనూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. రైతుల తలసరి అప్పులోనూ ఏపీదే మొదటి స్థానం. జాతీయ స్థాయిలో రూ.1.45 లక్షలు తలసరి అప్పు ఉంటే ఏపీలో రూ.2.45 లక్షలుగా ఉంది. కరువొచ్చినా, వరదలొచ్చినా, సాగునీటి సమస్య వచ్చినా.,వ్యవసాయ శాఖ మంత్రి ఏ రోజూ అడుగు బయటపెట్టిన పాపానపోలేదన్నారు.

# రైతు భరోసా పేరుతో వంచన

- **అసమర్థ పాలనతో వ్యవసాయరంగం నిర్వీర్యం**
- **పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులకు చేసింది శూన్యం**
- **ధాన్యం కొనుగోళ్లలో రైతులకు దగా**
- **రైతులను ఏ విధంగానూ ఆదుకోని జగన్‌రెడ్డి ప్రభుత్వం**
- **ధ్వజమెత్తిన మాజీమంత్రి ఆలపాటి**

అమరావతి: అనునిత్యం మోసాలతో బతికే ముఖ్య మంత్రి చివరకు రైతుభరోసా పేరుతో అన్నం పెట్టే అన్నదాతల్ని సైతం వంచించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యంచేసి, సర్వనాశ నం చేసిన ఘనుడిగా కూడా నిలుస్తాడని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు జగన్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నిలబెట్టుకోలేదు. కేంద్రప్రభుత్వం అందించే ఆర్థికసాయంతో సంబంధం లేకుండా ఏటా ప్రతిరైతుకి తన ప్రభుత్వమే రూ.13,500లు ఇస్తుందని చెప్పిన జగన్ రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రం ఇచ్చే సొమ్ముకు కేవలం రూ.7,500లు మాత్రమే కలిపి రైతులకు అందిస్తున్నాడు. రాష్ట్రంలో 82 లక్షల మంది రైతులుంటే, కేవలం 52 లక్షల మందికే రైతు భరోసా సాయం అందిస్తూ మిగిలిన వారికి మొండిచేయి చూపించాడు. రైతులందరికీ కాకుండా తన పార్టీ సాను భూతిపరులకు మాత్రమే అందించి, అన్నదాతల సాయంలో కూడా వివక్ష చూపించాడు. గతంలో చంద్రబాబు ఒకేసారి రూ.50వేల రుణమాఫీ చేస్తే, జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో కొద్దిమంది రైతులకి కేవలం రూ.37,500లు మాత్రమే అందించి చేతులు దులుపుకున్నాడు. రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వలేని జగన్ రెడ్డి రైతుల్ని ఉద్ధరించానని చెప్పడం హాస్యాస్పదమని ఆలపాటి విమర్శించారు.

### ప్రాజెక్టుల నిర్మాణానికి చేసింది శూన్యం

వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన సాగునీటి రంగానికి, ప్రాజెక్టుల నిర్మాణానికి జగన్ రెడ్డి చేసింది శూన్యం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ను రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి నాశనం చేశాడు. రాష్ట్రంలో కరువు ఏర్పడితే, ఆఖరికి కరువు మండలాల ప్రకటనలో కూడా జగన్ రాజకీయాలు చేశాడని ఆలపాటి దుయ్యబట్టారు.

### ధాన్యం కొనుగోళ్లలో అవినీతి

రైతులకు అందించే ఆర్థికసాయంలో కోతలు పెట్టిన జగన్ రెడ్డి చివరకు రైతు భరోసా కేంద్రాల సాక్షిగా అన్నదాతల్ని నిలువునా వంచించాడు. ధాన్యం కొను గోళ్లలో రైతుల్ని మోసగించి, వారి కష్టాన్ని దోచుకున్నా డు. కళ్లాల్లోనే ధాన్యం కొంటాను.. తేమశాతంతో పని లేకుండా సకాలంలో డబ్బులుచెల్లిస్తానని మాయ మాట లు చెప్పి మోసగించాడు. రవాణా ఛార్జీలు, గోతాలకు డబ్బులు, తేమశాతం అంటూ రకరకాల కారణాలతో ధాన్యం రైతుల్ని,వారి కష్టాన్ని వైసీపీ నేతలు దోచుకుం టున్నా జగన్‌రెడ్డి స్పందించలేదు. అరకొరగానే ధాన్యం కొనుగోళ్లు జరిపింది. ఫలితంగా రైతులు రూ.2,580 కోట్లు నష్టపోయేలా జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవ హరించిందని ఆలపాటి విమర్శించారు.

### ఆక్వారైతుల్ని ముంచిన జగన్

ఆక్వారైతులకు యూనిట్‌విద్యుత్ రూ.1.50పైసలకు అందిస్తానని చెప్పి,తీరా ముఖ్యమంత్రి అయ్యాక ఆక్వా-



నాన్‌ఆక్వా జోన్ అంటూ రైతుల్ని విడగొట్టి యూనిట్ విద్యుత్ ధరను రూ.5.85 పైసలకు పెంచాడు. పంట లబీమా అమలు విషయంలో కూడా ఈ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా అన్నీ దొంగలెక్కలు చెప్పాడు. ప్రతిపక్ష నేత చంద్రబాబు రైతులకు అందిం చాల్సిన పంటల బీమా సాయంపై అసెంబ్లీలో వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీసే వరకు జగన్‌రెడ్డి రైతులు తరుపున చెల్లించాల్సిన ప్రీమియం సొమ్ముని చెల్లించలేదు. పంట లబీమా కింద రాష్ట్రవాటాగా చెల్లించాల్సిన సొమ్ము సకాలంలో చెల్లించని జగన్‌రెడ్డి రైతుల పక్షపాతా? చంద్రబాబు ప్రభుత్వం డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతిలో సాగుచేపట్టే రైతులకు 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తే, అధికారంలోకి రాగానే జగన్ ఆ పథకాన్ని అటకెక్కించాడు. టీడీపీ ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు హార్వెస్టర్లు, రొటోవేటర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అందిస్తే, జగన్ సర్కార్ కనీసం టార్పాలిన్లు కూడా ఇవ్వలేకపోయింది. తుఫాన్లు.. అకాల వర్షాలు.. ఇతర ప్రకృతి విపత్తులవల్ల పంటలు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడంలో కూడా జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యాడు. మిచౌంగ్ తుఫాన్ వల్ల రాష్ట్రంలో జరిగిన పంటనష్టాన్ని కప్పిపుచ్చి కేంద్రానికి జగన్‌రెడ్డి తప్పుడు సమాచారమిచ్చాడు. రాష్ట్రంలో రూ.10వేల కోట్లకుపైగా విలువైన పంటనష్టం జరిగితే జగన్‌రెడ్డి కేవలం రూ.700 కోట్ల నష్టం మాత్రమే జరిగిందని చెప్పడం అన్నదాతల్ని దెబ్బతీయడం కాదా? జగన్‌రెడ్డి 4ఏళ్ల 10నెలలపాలనలో మొత్తంగా రాష్ట్రంలో రూ.60 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగి, 30లక్షల కు పైగా రైతులు నష్టపోయారు. పంటచేతికి దక్కక తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు జగన్‌రెడ్డి అందించిన ఇన్ పుట్ సబ్సిడీ కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే. కొన్ని చోట్ల మరీదారుణంగా ఎకరాకు రూ.32 మాత్రమే పరి హారం ఇచ్చారు. రైతులకు వడ్డీలేని రుణాలకు రూ.4 వేల కోట్లు, ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేలకోట్లు అందిస్తానన్న హామీలను కూడా జగన్ విస్మరించాడు. సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు, యాంత్రీ కరణ పరికరాలు అందించలేని జగన్‌రెడ్డి,తన చేతగాని పాలనతో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, రైతుల్ని రోడ్డున పడేశాడని ఆలపాటి దుయ్యబట్టారు.

### రైతుల పేరెత్తే అర్హత లేదు

రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో 3వ స్థానంలో నిలపడం.. కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో నిలపడమే జగన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో సాధించిన ఘనత. రాష్ట్రంలోని ఒక్కో రైతుతలపై జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.2,45,554ల అప్పుభారం వేసింది.రైతుల అప్పుల్లో కూడా దేశంలోనే మన రాష్ట్రం రెండోస్థానంలో నిలిచిం ది. ఏకంగా రూ.6వేల కోట్ల ప్రజల సొమ్ముని అమూల్ సంస్థకు దోచిపెట్టిన జగన్‌రెడ్డి, పాడిరైతులకు ఇస్తానన్న బోనస్ ఇవ్వకుండా వారిని కూడా మోసం చేశారు. రాష్ట్రంలోని పాల డెయిరీలకు ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సహాయసహకారాలు అందించకుండా వాటిని నిర్వీర్యం చేశారు. అబద్ధాలు, అసత్యాలు, మోసాలతో రైతుల్ని నిలువునా వంచించిన రైతు ద్రోహి జగన్‌రెడ్డికి రైతుల పేరెత్తే అర్హత కూడాలేదని ఆలపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బైరెడ్డిపల్లిలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

**- పాల్గొన్న మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి**



తిరుపతి చైతన్యరథం : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికంగా టీడీపీ నాయకులతోపాటు జనసైనికులు సైతం ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. బైరెడ్డిపల్లిలోని అన్ని వీధులలో పర్యటన చేస్తూ ఇంటింటికి వెళ్లి ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజల వ్యక్తిగత సమస్యలను, స్థానిక సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ కూడలిలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం బాధ్యతాయుతంగా ఆలోచించాలి

*ఆత్మకూరులో మై ఫస్ట్ ఓటు ఫర్ సి.బి.ఎన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి*




శ్రీశైలం (చైతన్యరథం): మొదటిసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే యువతకు తమ మొదటి ఓటును అభివృద్ధి కాంక్షించే వారికి వేసి సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టీడీపీ నేత బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని థెరిస్సా కళాశాల నందు "మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సైకోతో పోరాడుతున్నారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా ఆలోచించాలన్నారు. యువత కోసం టీడీపీ తరపున అవగాహన కల్పస్తామని బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్ ప్రచార పోస్టర్ ను టీడీపీ నేతలు భూమా విఖ్యాత్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి

*కదిరిలో టీడీపీ ఎన్నికల ప్రచారం*



కదిరి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ నేత కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదదేవి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ పని అయిపోయిందని, కాబట్టే ఆ పార్టీలో ఉండలేక అనేక మంది నేడు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. బుధవారం 7వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కదిరిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ - జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధి కోసమే టీడీపీ - జనసేన పార్టీలో ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయని, రాష్ట్రంలోని సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో తెలుగు యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**స్థానికులకే 40 శాతం ఉద్యోగాలు - బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**





శ్రీకాళహస్తి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక ఏపీ సీడ్స్ నుంచి నాలుగు మాడవీధుల గుండా యువతతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం లో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో పాదయాత్ర చేసేటప్పుడు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, హామీనిచ్చి ఐదేళ్లు కావస్తున్న, ఇంతవరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, యువత ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టే విధంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, ఇక ఎన్నికలకు రెండు నెలల సమయం మాత్రమే ఉందని, ఈ రెండు నెలల పాటు యువత దీక్షపూని టిడిపికి విజయం చేకూర్చే విధంగా కృషి చేయాలని కోరారు, యువత ముందుకు వచ్చి, ప్రజలకు ప్రస్తుత అధికార ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాన్ని తెలియజేయాలని కోరారు, తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే స్థానికంగా ఉండే పరిశ్రమల్లో 40% ఉద్యోగాలు స్థానికులకే వచ్చే విధంగా కార్యాచరణ చేపడతానని, నిరుద్యోగ యువతకు పెద్దపీట వేసి వారి భవిష్యత్తును బంగారమయం చేస్తానని తెలియజేశారు.

### గోపాలపురంలో టీడీపీలోకి చేరికలు

శ్రీకాళహస్తి మండలం లోని గోపాలపురం గ్రామానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు వందమంది టీడీపీలో చేరారు, బుధవారం ఊరందూరు నివాసంలో బొజ్జల సుధీర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన విజయ్ కుమార్, బాలరామయ్య, చంద్ర, రావణయ్య, వీరాస్వామి, సుబ్బయ్య, వెంకటేష్, రోశయ్య, శంకరయ్య, వెంకటయ్య, కాలేబు, మణి, గంగయ్య, మంగయ్య, సుబ్బమ్మ, సురేష్, వెంకటేష్ వీరాస్వామి, మునీశ్వరి, శివ, చలపతి వారి మిత్ర బృందం సుమారు వందమంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం శ్రీకాళహస్తి మండల నాయకులు చెంచయ్య నాయుడు, సతీష్, మణి తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవడమే జగన్ సర్కార్ లక్ష్యం

*ఆళ్లగడ్డలో భూమా అఖిల ప్రియ ఎన్నికల ప్రచారం*

ఆళ్లగడ్డ (చైతన్యరథం): సహజ వనరులను దోచుకోవడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుపోయిందని, రాష్ట్రం మరో 20 ఏళ్ల వెనక్కి నెట్టబడిందని అన్నారు. వైసీపీ మునిగిపోయే నావ అని అందులో నుంచి అనేక మంది నేడు బయటకు వస్తున్నారని అన్నారు. ఆ పార్టీ విధానాలు నచ్చకే అనేక మంది టీడీపీలో చేరుతున్నారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. బుధవారం భూమా అఖిలప్రియ నియోజకవర్గంలోని చాగలమర్రి మండలం పెద్ద వంగాలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పలువురు ఆమె సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి భూమా అఖిలప్రియ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



జగన్ కు ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్స్ అయిపోయిందని, వైసీపీని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూమా అఖిల ప్రియ భర్త భార్గవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానంలో ఏపీ

*మండిపడ్డ నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి*



పీలేరు (చైతన్యరథం): రాష్ట్రంలోని రైతాంగాన్ని ముఖ్యమంత్రి జగన్ నట్టేట ముంచాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీలో బుధవారం ఆయన జనసేన, టీడీపీ శ్రేణులతో కలిసి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నార న్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు, సాగు పెట్టుబడి గణనీయ తగ్గింపు, పంటలకు పూర్తిగా పెట్టుబడి సాయం, కనీస గిట్టుబాటు ధర వంటి అనేక హామీలు గుప్పించిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక రైతాంగాన్ని పట్టించుకోవడం మానేశారన్నారు. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల జగన్ పరిపాలనలో రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో, పంటల కోసం రైతులు చేస్తున్న అప్పుల్లో ప్రథమ స్థానంలో ఉందన్నారు. సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసేసిన జగన్ సర్కారు... రాష్ట్ర రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టడమే టీడీపీ - జనసేన లక్ష్యం

**- కే.ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు**



పత్తికొండ (చైతన్యరథం): వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టడమే లక్ష్యంతోనే టీడీపీ - జనసేన పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని టీడీపీ నేత కే.ఈ శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. బుధవారం పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామం నుండి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ... జగన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం సర్వనాశమైందని దోచుకోవడం దాచు కోవడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రం లో ల్యాండ్, శ్యాండ్, వైను, మైను ఇలా అన్ని విధాలుగా రాష్ట్రాన్ని వైసీపీ నేతలు దోచుకు న్నారని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేలా ప్రతిఒక్కరూ పనిచేయాలని శ్యామ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీ నిస్వార్థ నాయకుడుకి పట్టం కట్టండి



- చంద్రగిరి అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి
- టీడీపీ యువనేత "పులివర్తి వినీల్"

**చంద్రగిరి (చైతన్యరథం) :** నీతి, నిజాయితీ, నిబద్ధత గల నిస్వార్థ నాయకుడు పులివర్తి నాని అని అలాంటి వ్యక్తి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. పులివర్తి నానితోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం చంద్రగిరి మండలం, రామిరెడ్డి పల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు అధ్వర్యంలో పార్టీ నేతలు వినీల్ కు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకపడిన చంద్రగిరిని గాడిలో పెట్టాలంటే ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని "పులివర్తి నాని"కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు పులివర్తి వినీల్.... ఓటమి భయంతో దొడ్డి దారిలో అందలం ఎక్కాలని ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30వేలకు పైగా బోగస్, దొంగ ఓట్లు నమోదయ్యాయని పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అద్భుతమైన ఆదరణ లభిస్తోందని పులివర్తి వినీల్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో టీడీడీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుప్పం ప్రజల్ని పిచ్చోళ్లను చేస్తున్న జగన్ రెడ్డి

- సినిమా సెట్టింగులు వేసి నీళ్లు తీసుకొచ్చామని చెప్పుకుంటారా?
- మండిపడ్డ చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్



**చిత్తూరు (చైతన్యరథం):** కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువను ప్రారంభించిన జగన్... కుప్పాన్ని ఉద్ధరించి నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందని చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ వ్యాఖ్యానించారు. హంద్రీనీవా జలాలు తరలింపు పేరుతో కుప్పంలో జగన్ రెడ్డి చేసిన హడావిడి ఇంతా ఇంతా కాదన్నారు. సినిమా సెట్టింగ్ వేసి మరి కుప్పం ప్రజల్ని సీఎం జగన్ రెడ్డి పిచ్చోళ్లను చేశారని మండిపడ్డారు. ఎన్నికల స్టంట్ లో భాగంగానే జగన్ కుప్పానికి నీళ్లు ఇచ్చినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో పూర్తి చేసిన కుప్పం బ్రాంచ్ కాలువ పనుల్లో 10 శాతం పెండింగ్ పనులు చేపట్టి ఎంతో చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటున్నారు. టీడీపీ హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ కు టీడీపీ ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రశాంతతకు మారుపేరు అయిన కుప్పంలో జగన్ రెడ్డి హింస రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎన్ని జిమ్మిక్కులు, మ్యాజిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో కుప్పంలో టీడీపీ గెలవడం ఖాయమన్నారు.

# పుట్టా సమక్షంలో టీడీపీలో చేరిన 45 కుటుంబాలు



**మైదుకూరు (చైతన్యరథం):** ఖాజీపేట మండలం పాటిమీదపల్లె గ్రామానికి చెందిన బత్తల శివ, రాచకోళ్ల సుబ్బరాయుడు, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఉపసర్పంచ్, ఎల్లోల సుబ్బయ్య, కరిమల నాగరాజు, నాగేష్, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు తదితర 45 కుటుంబాల వారు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపాలో భారీగా చేరారు.. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ..నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, దాసరి శ్రీనివాసులు,తొట్టె రాము,పెద్ద గంగయ్య,పెద్ద రమణయ్య,భాస్కర్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,వీరయ్య,పిచ్చయ్య నాయుడు, పుల్లయ్య నాయుడు, వెంకట్రామరెడ్డి, వెంకటరామరెడ్డి, ఖాదీరుల్లా,ఫరూఖ్,జెండాల భాష,చిన్న, సుబ్బయ్య, వెంకట.సుబ్బయ్య, తదితర తెదేపా నేతలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు..

# రాయచోటిలో ఘనంగా జయహో బీసీ సదస్సు



**రాయచోటి (చైతన్యరథం):** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం నందు రాజంపేట పార్లమెంటు స్థాయి జయహో బీసీ కార్యక్రమానికి సుమారు 4500 మంది బీసీలు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సుగావాసి బాలసుబ్రమణ్యం, రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, తంబాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరపల్లి జై చంద్ర రెడ్డి, రాజంపేట నియోజక వర్గం ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, బీసీ పార్లమెంట్ మానిటరింగ్ సభ్యుల, బీసీ పార్లమెంట్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, పార్లమెంటు సాధికార సమితి కన్వీనర్లు, తటస్థ బీసీ సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# వైఎంఆర్ కాలనీలో ప్రవీణ్ రెడ్డికి ప్రజా నీరాజనం



**ప్రొద్దుటూరు (చైతన్యరథం):** నియోజకవర్గంలో వైఎంఆర్ కాలనీలోని ప్రజలు టీడీపీ ఇన్‌చార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వాగత నీరాజనం పలికారు. 120వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఆయనతో పాటు సతీమణి మోనికా రెడ్డి, సోదరి హరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నల్లూరు గ్రామం ఎస్సీ కాలనీవాసులు టీడీపీలో చేరిక



- పార్టీలోకి ఆహ్వానించిన సవితమ్మ

**పెనుకొండ (చైతన్యరథం) :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నల్లూరు గ్రామం ఎస్సీ కాలనీ వాసులు 13 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు .వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం- జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆహ్వానించారు. నియోజకవర్గంలో సవితమ్మ గెలుపుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# దొడ్డపాడు గ్రామానికి చెందిన 30కుటుంబాలు టీడీపీలో చేరిక

- పార్టీ కండువాతో ఆహ్వానించిన గౌరు చరితరెడ్డి



**పాణ్యం (చైతన్యరథం):** కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సయ్యద్ హుస్సేన్,హుస్మన్ బాషా తో పాటు, 30 కుటుంబాలు కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సమక్షంలో టీడీపీ చేరారు. వీరందరినీ చరితమ్మ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి,ఆహ్వానించి వారికి స్వాగతం పలికారు.

**పార్టీ లో చేరినవారు..** యస్ నజీర్ బాషా,జిలాన్ బాషా,నూర్ బాషా,పి సిలార్ బాషా,యస్ ఖాసిం, బందే నవాజ్,పి మిన్నల్ల,పి నబీ రసూల్,ఆటో శెక్షా,యస్ నబి రసుల్,దస్తగిరి, మిన్నల్ల,యస్ మసూం వలి,చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి , తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ , పెద్దటేకూరు సాయి తరుణ్ రెడ్డి, దొడ్డి పాడు గ్రామం నాయకులు మహబూబ్ బాషా,ఖాజా హుస్సేన్,సయ్యద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పతనం తథ్యం !

- భారీ జనసందోహంతో తాడేపల్లిగూడెం చేరిన "ఆదిరెడ్డి - అనుశ్రీ"
- 100 కార్లు... 1000 బైకులతో నగరంలో భారీ ర్యాలీ
- కోటిపల్లి బస్టాండ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** తెలుగుదేశం - జనసేన కూటమితో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం ఆరంభమైందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా తాడేపల్లిగూడెం (ప్రత్తిపాడు)లో జరిగిన టీడీపీ - జనసేన కూటమి మొదటి బహిరంగ సభకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి టీడీపీ - జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి వెళ్లారు. 100 కార్లు, 1000 బైకులపై సుమారు 5000 వేల మంది ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, అదికూడా టీడీపీ - జనసేన పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జగన్ కోరిక మేరకు వైకాపాను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తాము ర్యాలీగా వెళుతుంటే ప్రజలు ఎవరికి వారు స్వచ్ఛందంగా బయటకు వచ్చి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్... రాజమండ్రిలో భరత్ రామ్ క్లోజ్ అన్నారు. ఉమామార్కండేశ్వర స్వామి ఆలయ చైర్మన్, వైకాపా నాయకులు యిన్నమూరి ప్రదీప్ తాడేపల్లిగూడెంలో జరిగిన టిడిపి - జనసేన మొదటి బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వైకాపా విధానాలు నచ్చక, ముఖ్యంగా ఎంపీ భరత్ రామ్ విధానాలపై విరక్తి వచ్చి యిన్నమూరి దీపు వైకాపా సభ్యత్వానికి రాజీనామా చేశారని తెలిపారు.

**నగరంలో భారీ ర్యాలీ :**

తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ - జనసేన మొదటి బహిరంగ సభకు హాజరయ్యేందు బయలుదేరే ముందు నగరంలో భారీ ర్యాలీ జరిగింది. తెలుగుదేశం - జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్లు, బైకులపై నగరంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీగా పర్యటించి కోటిపల్లి బస్టాండ్ చేరుకున్నారు. అక్కడి ఎన్టీఆర్ విగ్రహానికి ఆదిరెడ్డి శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మహేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన నాయకులు తదితరులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన పార్టీల రాష్ట్ర, పార్లమెంట్, నగర, మహిళ కమిటీల నాయకులు, అధిక సంఖ్యలో యువకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**టీడీపీ - జనసేనలో చేరిన యిన్నమూరి దీపు :**

ఉమామార్కండేశ్వర స్వామి ఆలయ చైర్మన్, వైకాపా నాయకులు యిన్నమూరి ప్రదీప్ తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ - జనసేన మొదటి బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## టీడీపీ నాయకుల చొరవతో వెలిగిన వీధి దీపాలు



- 64వ డివిజన్ పరిధిలో వీధి దీపాల మరమ్మత్తులు

**విజయవాడ (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, కనీస మౌలిక వసతులపై దృష్టి సారించకపోవడం దుర్మార్గమని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేతలు మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని కండ్రిక 64వ డివిజన్‌లోని 105,106,107 బూత్‌లలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటీవల ఆయా ప్రాంతాల్లో నియోజకవర్గ టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు తనయుడు బోండా రవితేజ నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పలువురు వీధి దీపాల సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వీఎమ్‌సీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించే వరకు టీడీపీ నాయకులు చొరవ చూపించాలని సూచించడంతో టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ బుధవారం మున్సిపల్ సిబ్బందిని వెంటబెట్టుకుని వీధి దీపాల మరమ్మత్తులను దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో 64వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టీడీపీ -జనసేన పొత్తు

- తెలుగు జనం విజయకేతనం జెండా సభ కు తరలి వెళ్లిన టీడీపీ నేతలు



**గన్నవరం (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం రావాలి అని హనుమాన్ జంక్షన్ లో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి దేవాలయం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్ల మీద రాష్ట్ర టీడీపీ నాయకులు అళ్ళ వెంకట గోపాలకృష్ణరావు, చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాదు, దొంతు చిన్నా, వేగిరెడ్డి పాపారావు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకుని ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక కండువాను తాడేపల్లిగూడెం సభలో చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు ఇవ్వడానికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో రాష్ట్ర టీడీపీ నేత అళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని రాష్ట్ర ప్రజలందరినీ జగన్మోహన్ రెడ్డి పేదరికంలోకి నెట్టివేశాదని తెలుగుదేశం హయాంలో 2029 విజన్ రూపొందించడమే కాకుండా అమరావతి, పోలవరం మరియు పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందని జగన్ పాలనలో పేదలు నిరుపేదలుగా మారిపోయారని కానీ వైసీపీ నాయకులు మాత్రం కుబేరులుగా అయ్యారని ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు రూ.10 ఇచ్చి రూ.100 దోచుకునే దోపిడీ ప్రభుత్వంగా మారిందని మండిపడ్డారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబునాయుడుని తిరిగి ముఖ్యమంత్రి చేయాల్సిన చారిత్రాత్మక అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందని అన్నారు.

## కలిసి పని చేద్దాం... విజయం సాధిద్దాం

- పిలుపునిచ్చిన టీడీపీ నేతలు



**కొవ్వూరు (చైతన్యరథం):** టీడీపీ - జనసేన పార్టీ కలిసిపనిచేసి విజయం సాధిద్దామని కొవ్వూరు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరు సమావేశంలో కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి అన్నారు. కంటమణి రామకృష్ణ మాట్లాడుతూ.. కొవ్వూరు నియోజకవర్గంతెలుగుదేశం కంచుకోట అని టీడీపీ-జనసేన కూటమి సత్తా చాటాలని, దీనిలో భాగంగా 28వ తేదీని తాడేపల్లిగూడెంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు జనసేన ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు మాట్లాడుతూ టీడీపీ - జనసేనలో ఏ పార్టీకి సీటు వచ్చినా అందరూ కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న జగన్ అరాచక పాలన అంతమొందించి జగన్ ను ఇంటికి సాగనంపాలన్నారు. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యకర్తలు త్యాగాలకు సైతం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !

- నియోజకవర్గ అభివృద్ధి కోసం తోడుగా నిలుస్తాం
- వర్ల కుమార్ రాజా సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణం తెలుగుదేశం పార్టీతోనే సాకారమవుతుంది. తొట్లవల్లూరు మండలం రొయ్యూరులో 100 వైసీపీ కుటుంబాలు ప్రముఖ న్యాయవాది పవన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. నియోజకవర్గ అభివృద్ధి కోసం, గ్రామాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్న పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజాకు అండగా ఉంటామన్నారు. పల్లెబాటతో ప్రజల్లోకి వెళ్లిన వర్ల కుమార్ రాజా సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ వర్ల కుమార్ రాజా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

స్థానిక ఎమ్మెల్యే దోపిడీపై పెట్టిన శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై పెట్టింది లేదు. ప్రజాధనాన్ని దోచుకోవడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం పట్టదని మండిపడ్డారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఇంతగా తపిస్తున్న నాయకుడి వెంట నడిచి గ్రామాలను బాగు చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాం, మండల కార్యదర్శి లక్క రేణుక, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జనం రక్తం పీలుస్తున్న సైకో సీఎం జగన్!

- టైలర్స్ డే వేడుకల్లో మాజీమంత్రి కన్నా



**సత్తెనపల్లి (చైతన్యరథం) :** గత 14 సంవత్సరాలుగా సత్తెనపల్లిలో 'టైలర్స్ డే' ని పండుగలా జరుపుకోవటం అభినందనీయమని మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కొనియాడారు. సత్తెనపల్లి పట్టణ ప్రగతి టైలర్స్ అసోసియేషన్ తరపున స్థానిక మన్నెం రెసిడెన్సీలో ఏర్పాటుచేసిన టైలర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు, ఈ రాష్ట్రంలో జగన్, ఆయన దొంగల ముఠా తప్ప ఏ వర్గమూ సంతోషంగా లేదు, సమాజంలోని అన్నివర్గాల వారి రక్తం పీలుస్తూ నరకం చూపుతున్నారు. పేదలు, పెత్తందారులకు మధ్య యుద్ధమంటున్న జగన్ అయిదేళ్లలో లక్షలకోట్లు దోచుకున్నారు. పేదలకు రూ.10 ఇచ్చి 100 లాగేస్తున్నాడు. 2019 లో 250 వచ్చే సామాన్యుడి కరెంటుబిల్లు ఇప్పుడు 2వేలు వస్తోంది. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ మళ్ళీ సిద్ధం అని జనం ముందుకు వస్తున్నాడు, దేనికి సిద్ధం, జైలుకు వెళ్లడానికా అని కన్నా ప్రశ్నించారు. ఇలాంటి సైకో ముఖ్యమంత్రిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యెల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్ బాషా జానీ బాబు, సర్వేపల్లి సీతయ్య, తోట అంబిక, సయ్యద్ రాంబో బుడె, యెల్లినీడి లక్ష్మి తులసి, పూజల వెంకట కోటయ్య, కంబాల వెంకటేశ్వరరావు, వీరేశం, జనసేన నాయకులు తవిటి భవన్ నారాయణ, సిరిగిరి మణికంఠ తెలుగుదేశం నాయకులు శిరసాల భుజంగరావు దేసు శ్రీనివాసరావు, ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కన్నా సమక్షంలో టీడీపీలో చేరికలు**

ప్రగతి టైలర్స్ అసోసియేషన్ కు చెందిన 40 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మి నారాయణ పసుపు కండువా కప్పి వారికి ఆహ్వానం పలికారు. కన్నా మాట్లాడుతూ... టీడీపీ టైలర్స్ అసోసియేషన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటుందని. మీ సమస్యలన్నీ తెలుగుదేశం-జనసేన కూటమి ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

## తాడేపల్లి గూడెం సభతో
# వైకాపాకు చరమగీతం : దేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): వైకాపా పాలనకు తాడేపల్లిగూడెం సభ చర్మగీతం పాడిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు.టీడీపీ- జనసేన పొత్తుతో వైకాపా నాయకులకు నిద్ర పట్టడం లేదని నిన్నటి సభతో,తాడేపల్లి ప్యాలెస్ కు పగుళ్లు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం సభకు వైకాపా ప్రభుత్వం అనేక ఆటంకాలు సృష్టించిందన్నారు. ఆర్టీసీ బస్సులు ఇవ్వడానికి నిరాకరించిందన్నారు. సొంత బస్సులు ఏర్పాటు చేసుకుంటే, వెళ్లడానికి వీలులేదన్నారు. ఈ నిరంకుశపు వైసీపీ ప్రభుత్వం సభకు వచ్చేవారిని అడ్డుకొని, ప్రజలకు స్వేచ్ఛ వాయువుల్ని అందించే, ప్రజాస్వామ్య పరిపాలన అందించే,రాజ్యాంగపరమైన పరిపాలన అందించే టిడిపి జనసేన సభకు అనేక ఆటంకాలు సృష్టించారు. టీడీపీ- జనసేన పొత్తు ను చూసి జగన్ రెడ్డి కి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ- జనసేన అధికారంలోకి వస్తుందని వైసీపీ అరాచకాలకు గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు.

టీడీపీ- జనసేన నాయకులు అనుకున్న దానికంటే అధిక సంఖ్యలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారని తెలిపారు.ఈ సభకు లక్షలాదిమంది ప్రజలు తరలివచ్చి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కోసం మద్దతు తెలిపారు అన్నారు.తాడేపల్లి గూడెంలో జరిగిన సభలో టీడీపీ- జనసేన మిలిటాన్ని అందరూ ఆశీర్వదించడంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మాకొద్దు ఈ జగన్ అంటున్నారని, అందుకు నిదర్శనం ఈ సభకు వచ్చిన జన సంద్రోహమే అని అన్నారు.అందరిని



సమదృష్టితో చూస్తే చంద్రబాబు మాకు కావాలంటున్నారు అయన రాష్ట్రానికి శ్రీరామరక్ష అంటున్నారు. జగన్ రెడ్డి వైసీపీ నేతలు ఓటమి భయంతో వణికి పోతున్నారని పేర్కొన్నారు.టీడిపి జనసేన పొత్తు సూపర్ హిట్ అని,ఇక జగన్ సినిమా అయిపోయిందని,ప్రజలే అంటున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి, టీడీపీ- జనసేన కూటమికి అధికారం కట్టబట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ- జనసేన తప్పక అధికారంలోకి వస్తుందని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పదంలో పరుగులుపెడుతుందని పేర్కొన్నారు.

## 28వ డివిజన్‌లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ భానునగర్ (టీఆర్‌టీఎస్ రోడ్డు)సాయి బాబా గుడి వద్ద నుండి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ పథకాలను వివరించారు.

ఈ సందర్భంగా బోండా ఉమ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని భవిష్యత్తు గ్యారంటీ అని తెలియజేసి ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే "పూర్ టూ రిచ్" నమ్మకం భరోసాను కల్పించే విధంగా వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.



## గిద్దలూరులో జోరుగా ఇంటింటి ప్రచారం



**- అశోక్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న తెలుగుతమ్ముళ్లు**

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలో టీడీపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి ముత్తముల అశోక్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకు పోతున్నారు. గత సోమవారం నుంచి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొని ఇంటింటి ప్రచారం చేపట్టారు. బుధవారం ఉదయం పట్టణంలోని ఒకటో వార్డు, 8వవార్డు, 19వవార్డులలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రతీ ఇంటికి తిరిగి టీడీపీ- జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. నాడు తెలుగుదేశం హయాంలో ముత్తుముల అశోక్ రెడ్డి పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించారని, పేదలకు 1404 ఎన్టీఆర్ టిడ్కో గృహాలను మంజూరు చేశారని, సిమెంట్ రోడ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేశారని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉండే స్థానికుడు ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఎల్లవేళల అందుబాటులో ఉంటాడని, ప్రతీ ఒక్కరికి కూత వేటు అంత దూరంలో నివాసం ఉండే మన నాయకుడు మన నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం కష్టపడే వ్యక్తి మన ముత్తుముల అని, రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు.

## మేటర్ వీక్.. ప్రచారం పీక్ అన్నట్లుగా వైసీపీ నేతల తీరు

- అభ్యర్థులు ఎవరో ప్రకటించుకోలేని దుస్థితి
- టీడీపీ 118 మంది అభ్యర్థుల ప్రకటనతో జగన్ వెన్నులో వణుకు
- టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): మేటర్ వీక్‌గా ఉన్నోళ్లకే ప్రచారం పీక్ స్టేజిలో ఉంటుందని జగన్‌రెడ్డి సహా వైసీపీ నేతలను చూస్తే అర్థమవుతోందని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి ఏడు జాబితాలు బయటపెట్టినా పూర్తి స్థాయి అభ్యర్థుల్ని ప్రకటించలేకపోయాడు. కానీ, చంద్రబాబు-పవన్ ఒకేసారి ఏకంగా 118 మంది అభ్యర్థుల్ని ప్రకటించారు. మరోవైపు వైసీపీకి దాదాపు సగానికి పైగా నియోజకవర్గాలకు అభ్యర్థులు కూడా దొరికే పరిస్థితి లేకుండా పోయింది. దోచుకున్న డబ్బు వాలంటీర్లకు పంచుతూ, ఓటర్లను బెదిరించాలంటున్నారు. నిన్నటికి నిన్న నిస్సిగ్గుగా.. వాలంటీర్లు పార్టీ కోసం వాడుకోవాలని ప్రకటించాడు. జగన్ రెడ్డి పనితీరు ఎలా ఉంటుందో.. మొన్న కుప్పానికి నీళ్లొదిలిన గేటును ఎత్తుకెళ్లిపోవడంతోనే బట్టబయలైంది. ఎన్ని సెట్టింగులేసినా జనం రాకపోవడంతో వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీపై పడి ఏడుస్తున్నారు. విజయవాడ పశ్చిమలో తంతే సెంట్రల్లో పడిన వెల్లంపల్లికి తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు.

వైసీపీ నేతలు మాట్లాడే మాటలతో జగన్ రెడ్డి సహా వైసీపీ నేతల వెన్నులో వణుకు స్పష్టంగా కనిపిస్తోంది. డబ్బు, మద్యం, బిర్యానీలు పంచినా జగన్ రెడ్డి సభలకు జనం రావడం లేదనే అసహనం వారి మొహాల్లో కనిపిస్తోంది. మేకపోతు గాంభీర్యం ప్రకటించినంత మాత్రాన భయం ప్రజలకు తెలియదనుకోవడం పిచ్చితనమన్నారు. రాష్ట్రానికి ఎవరి హయాంలో మేలు జరిగిందో చర్చించే దమ్ముంటే వైసీపీ చడ్డీ బ్యాచ్ ఎవరైనా రావొచ్చని వీరంకి వెంకట గురుమూర్తి సవాల్ చేశారు.

# నేటి నుంచి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి బ్యాడ్మింటన్ లీగ్

**– విజేతలకు రూ. లక్ష, రూ.75 వేలు, రూ.50 వేలు, రూ. 25 వేలు నగదు బహుమతులు**

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో పెనుమాకలో జై హనుమాన్ బ్యాడ్మింటన్ అకాడమీ(కెనరా బ్యాంక్ వెనుక) నందు నేటి నుంచి జరగనున్న మంగళగిరి నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ లీగ్ పోటీలకు బుధవారం తెలుగు యువత అధ్వర్యంలో డ్రా తీశారు. 185 టీమ్ ల మధ్య ఆన్ లైన్ ద్వారా డ్రా తీసి పోటీపడనున్న అన్ని జట్లు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో యువతను క్రీడల వైపు ప్రొత్సహించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ వివిధ రకాల టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గ యువత మొత్తం నారా లోకేష్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులను తయారుచేసి, రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దేందుకు కృషి చేశారన్నారు. మంగళగిరిలో 24 ఎకరాల్లో 34,000 సీటింగ్ సామర్థ్యంతో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం యువత కోసం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు.ఐదేళ్లుగా క్రీడా రంగాన్ని భ్రష్టు పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక శాఫ్ ఆధ్వర్యంలో పేద క్రీడాకారులకు ఉచితంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ స్టేడియాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు కట్టబెట్టారని మండిపడ్డారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 1 లక్ష, ద్వితీయ బహుమతి రూ. 75, తృతీయ బహుమతి రూ. 50 వేలు, నాలుగో బహుమతి రూ. 25 వేలు, క్వార్టర్ ఫైనల్స్‌లో ఒక్కో జట్టుకు 5వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కందుల నాగార్జున, మంగళగిరి పట్టణ అధ్యక్షులు భోగి వినోద్, బొర్రా సాయి ఆరవింద్, షేక్ హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు**

మార్కాపురం (చైతన్యరథం): మార్చి 3వ తేదీన మార్కాపురం లో జరగబోయే నారా లోకేష్ బాబు "శంఖారావం" సభను దిగ్విజయం చేయాలని పార్టీ శ్రేణులకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పిలుపు నిచ్చారు.

వచ్చేనెల మార్చి 3వ తేదీన మార్కాపురం పట్టణంలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు " శంఖారావం " సభకు సన్నాహక సమావేశం మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి

- వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం
- వాలంటీర్, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను రద్దు చేయాలి
- డిమాండ్ చేసిన వై.వీ.బీ రాజేంద్రప్రసాద్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు

**విజయనగరం (చైతన్యరథం):** గ్రామ వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243జి 11వ షెడ్యూల్లో పేర్కొన్న ప్రకారం గ్రామపంచాయతీలలో విలీనంచేసి, సర్పంచుల ఆధ్వర్యంలోనే అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేకంగా, రాజ్యాంగ శక్తులుగా సర్పంచులకు పోటీగా - సమాంతరంగా ఏర్పాటు చేసిన వైసీపీ నాయకులైన గృహ సారథులను, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుతో కలిసి బుధవారం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు పదహారు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... పంచాయతీ నిధులు దోచుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సర్పంచులకు చెందాల్సిన నిధులు దారి మళ్లించి దోచుకోవడం దుర్మార్గమని 12,918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయారని, అసమర్థులుగా, చేతకాన్ని వాళ్ళలా మా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడుతున్నారని అన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని అన్నారు.

**జగన్ ఓడితేనే - మన మనుగడ : వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు**

రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిని ఓడించేందుకు సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్లు తీవ్రంగా కృషి చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పిలుపునిచ్చారు. "జగన్ ఓడితేనే - మన మనుగడ" అనే నినాదంతో ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా తమ తమ గ్రామాలలో, పట్టణాలలో పనిచేయాలని లక్ష్మీ ముత్యాలరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గెదుల రాజా రావు, విజయనగరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సోము నాయుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ్ యాదవ్, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, చింతకాయల ముత్యాలు, వాణపల్లి ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.






## వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం



- మండిపడ్డ టీడీపీ నేత గండి బాజ్జీ

**విశాఖ దక్షిణం (చైతన్యరథం):** టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గండి బాజ్జీ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం 33వ వార్డులో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రం సర్వనాశనమైందని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో సామాన్యులు పేదలుగా... పేదలు నిరుపేదలుగా మారిపోయారని అన్నారు. సంక్షేమం పేరుతో ఒకచేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ. 100 దోచుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనక్కిపోయిందని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బాజ్జీ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాక్షస పాలన నుండి మన రాష్ట్రాన్ని రక్షించకపోతే మన పిల్లల బంగారు భవిష్యత్తును కోల్పోతాం

- తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి గజపతి రాజు
- 33, 34 డివిజన్‌లలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



**విజయనగరం (చైతన్యరథం):** అన్ని వర్గాల ప్రజలను హింసిస్తున్న వైసీపీ రాక్షస పాలన నుండి మన రాష్ట్రాన్ని రక్షించకపోతే మన పిల్లల బంగారు భవిష్యత్తును కోల్పోతామని తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి గజపతి రాజు అన్నారు. నియోజకవర్గంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు విజయనగరం పట్టణం 33వ మరియు 34వ డివిజన్ లలో నాగోజీపేట, ఇంద్రనగర్, బాలాజీ నగర్ మొదలగు ప్రాంతాలలో తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యువతకు ఉద్యోగ అవకాలు లేవని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు ప్రకటిస్తానని హామీ ఇచ్చిన జగన్ డిఎస్సి పేరుతో యువతను మోసం చేయాలనీ చూస్తున్నాడని విమర్శించారు. ఐదేళ్ళలో కనీసం ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేకపోయారని, దీనికితోడు ఉన్న కంపెనీలను తరిమేసి యువత కు ఉపాధి లేకుండా చేసారని, ఎన్నడూలేని విధంగా గంజాయి విచ్చలవిడిగా దొరకడం వలన యువత వాటికి బానిసలై వారి భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు.

మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు, పన్నుల భారం మోపి ప్రజలను తీవ్ర అవస్థలకు గురి చేస్తుందని, చివరికి చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వమిదని విమర్శించారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను హింసిస్తున్న ఈ రాక్షస పాలన నుండి మన రాష్ట్రాన్ని రక్షించకపోతే మన పిల్లల బంగారు భవిష్యత్తును కోల్పోతామని, అందుచేత అందరు సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించి తద్వారా నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రి చేయాలని అదితి గజపతి రాజు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపేట నీళ్లట్యాంక్ జంక్షన్ దగ్గరలో "జయహో బీసీ" సమావేశం




**విజయనగరం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు విజయనగరం పట్టణంలో ప్రాంతాల వారిగా "జయహో బీసీ" కార్యక్రమం నిర్వహించుటలో భాగంగా 13వ, 14వ, 15వ మరియు 16వ డివిజన్ లకు సంబంధించి కొత్తపేట నీళ్లట్యాంక్ జంక్షన్ దగ్గరలో "జయహో బీసీ" సమావేశం బీసీ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక వార్డులకు చెందిన బీసీ కుల వృత్తుల వారు, బీసీ వర్గాల ప్రజలు, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుపాంలో టీడీపీ- జనసేన పార్టీల ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం



**కురుపాం (చైతన్యరథం) :** పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలంలో తెలుగుదేశం-జనసేనపార్టీ ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్ ఇంటి వద్ద ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి తోయక జగదీశ్వరి భారీ మెజారిటీతో గెలిపించాలని, మండలంలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా పెట్టిన బాబు సూపర్ 6 పథకాలు గురించి వివరించాలని, రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశంపార్టీ నాయకులు, జనసేనపార్టీ నాయకులు శంఖం పూరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తప్పు చేసిన ఏ ఒక్కరిని
వదిలి పెట్టను
TEAM YELLOW
TEAM YELLOW